తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
21 జనవరి 2025
పేజీలు : 08
Follow :

# బాలిక సాధికారత దిశగా జిల్లాను
# మొదటి స్థానంలో నిలపాలి

○ అదనపు కలెక్టర్ నగేష్



మిగతా 9లో..



## పార్టీ పటిష్టతకు
## పాటు పడాలి

○ నామాజీ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 20 (జనంసాక్షి):**
నారాయణపేట మండలంలో బిజెపి పటిష్టతకు పాటు పడాలి అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ అన్నారు. సోమ వారం నారాయణపేట మండలం బిజెపి అధ్యక్షురాలు జ్యోతి నాగురావు నామాజీనీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా నామాజీ జ్యోతి ,సాయిబన్న దంపతులను శాలువాతో సన్మా నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో అత్యధిక స్థానాలు సాధించి బిజెపి సత్తా చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామా జీ,మండల యువ మోర్చ. అధ్యక్షుడు కార్తిక్,పట్టణ కోశాధి కారి హన్మంతు రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర
## రాజనర్సింహ పర్యటన రద్దు



**మక్తల్, జనవరి 20, (జనంసాక్షి):**
మక్తల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు రవికుమార్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నేడు ప్రారంభోత్సవం జరిగే కార్యక్రమాలకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు డాక్టర్ దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా డయాలసిస్ సెంటర్ ప్రోగ్రాం,150 పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవం జరగాల్సి ఉంది. కానీ ఆరోగ్య శాఖ మంత్రి కర్ణాటక రాష్ట్రంలో వివిధ ప్రోగ్రాంలో పాల్గొంటున్నందువల్ల నేటి కార్యక్రమాలు రద్దు చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనరసింహ సమయం తీసుకొని డయాలసిస్ సెంటర్, అదేవిధంగా 150 పడకల ఆసుపత్రి భూమి పూజ కార్యక్రమం త్వరలోనే చేస్తామని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఏ. రవికుమార్, నాయకులు గాయత్రి అనిల్, గడ్డం రమేష్, నాగరాజు పాల్గొన్నారు.



# పిల్లల పట్ల ప్రత్యేక
# శ్రద్ధ వహించండి

○ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్

మిగతా 9లో..

# పాఠకులను ఆకట్టుకునే కథనాలతో 'జనంసాక్షి' ముందుకు

- రాయికోడ్‌లో 'జనంసాక్షి' క్యాలెండర్ ఆవిష్కరణ
- మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి



**రాయికోడ్, జనవరి 20, (జనంసాక్షి):** పాఠకులకు ఆకట్టుకునే కథనాలతో జనంసాక్షి దినపత్రిక ముందుకు వెళ్తోందని రాయికోడు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన రాయ కోడు మార్కెట్ కమిటీ సమావేశ మందిరంలో జనంసాక్షి దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను చైర్మన్ సుధాకర్ రెడ్డి కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జనంసాక్షి దినపత్రిక పాఠకుల మదిలో నిలిచిపోయే కథనాలతో దూసుకుపోతుందన్నారు. ప్రభుత్వా నికి ప్రజలకు వారిదిగా నిలుస్తూ ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా వార్త కథనాలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వినయ్ కుమార్, డైరెక్టర్లు గొల్ల విటల్, బక్కన్న, మహేష్, అమరేశ్వర్, మహిపాల్, పని రాజ్, కృష్ణ, కార్యదర్శి, పాలకవర్గం సభ్యులు, పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి

- రాజగోపాల్ పేట ఎస్ఐ ఎండి ఆసిఫ్




**నంగునూర్, జనవరి 20, (జనంసాక్షి):** నంగునూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే రాజగోపాల్పేట పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో నేషనల్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించి వాహనదారులకు విద్యార్థులచే గులాబీ పువ్వులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజగోపాల్పేట ఎస్సై ఎండి ఆసిఫ్ వాహనదారు లందరూ రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ లేకుం డా వాహనం నడపవద్దని తల్లిదండ్రులు మైనర్‌లకి వాహనాలు ఇవ్వరాదని మైనర్‌లులో వాహనాలు నడిపించో వారి తల్లిదండ్రుల మీద కఠిన చర్యలు తీ సుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బం ది, టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హరగోపాల్‌ను నిర్బంధించడం నియంతృత్వ చర్య

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి, జనవరి 20, (జనంసాక్షి):** నిరంతరం ప్ర జా హితాన్ని కోరే ప్రొఫెసర్ హరగోపాల్‌ను అరెస్టు చేసి నిర్బంధించడం నియంతృత్వానికి నిదర్శనమని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి చేస్తున్నది ప్రజా పాలన కాదని, ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా పని చేస్తున్నదని దుయ్యబట్టారు. అచ్చంపేట నియోజక వర్గం బల్మూరు మండలం మైలారంలో మైనింగ్‌కు వ్యతిరేకంగా చేస్తున్న గ్రామస్తుల నిరసనకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన ప్రొ ఫెసర్ హరగోపాల్, ఇతర ప్రజాసంఘాల నాయకులను అరెస్ట్ చేయడం దుందుడుకు చర్యగా అభివర్ణించారు. ప్రొఫెసర్ హరగోపాల్ ప్రశ్నించే గొంతు క అని, ప్రజల జీవన విధానాన్నికి భంగం కలిగించే మైనింగ్ ఆపాలని అడి గితే ఆయనను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కడమే అని అన్నా రు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన మేధావులు ఇప్పటికైనా భ్రమలు వీడి ప్రజాపక్షాన నిలబడాలని ఆయన సూచించారు. ప్రొఫెసర్ హరగోపాల్ అరె స్టును తీవ్రంగా ఖండిస్తున్నానని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెల్ల డించారు.

# అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలి



**రాయికోడ్, జనవరి 20, (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభు త్వం అర్హులైన లబ్ధిదారులందరికీ రైతు భరోసా, ఇంది రమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు జారీ, ఇందిర మ్మ గృహాలు వంటి పథకాల అమలు చేయాలని బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ అన్నా రు. గతంలో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించిన కాంగ్రెస్ ప్రభుత్వం అందులో నుంచే కొంత మందినే లబ్ధిదారులను గుర్తించి మిగిలిన వారికి మొండి చెయ్యి చూపడం సరికాదన్నారు. దరఖాస్తు నుంచి కోతలు విధించ కుండా రేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల మార్గ దర్శకాలు ఆ గ్రామ పంచాయతీ సభ ద్వారా ప్రజలకు క్లుప్తంగా వివరించాలని సూచించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా 12000లను వ్యవసాయ యోగ్యమైన భూమిలకు మాత్రమే అని ఈ పథకం వర్తిస్తుందని తెలుపడం శోచనీయం అని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లల పథకం గ్రామ పంచా యతీ సభ ద్వారా ఎంపిక చేసి సంబంధిత జాబితాలను ప్రజలకు వెల్లడిం చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ద్వారా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తే సహించేది లేదు

- సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రటరీ ఎర్రబోలు రాజిరెడ్డి



**సిద్ధిపేట బ్యూరో, జనవరి 20, (జనంసాక్షి):** గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో మీరు అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన ఘన త మీకే దక్కింది. కమిషన్లతో కాంట్రాక్టులు చేసి రాష్ట్రాన్ని దివాలా గోరుతనం చేసిన ఘనత కూడా మీకే దక్కింది. హెూదాను హుందాతనన్నీ ప్రదర్శించాలన కోరారు. ప్రభుత్వంలో ఎవరినైనా విమర్శించే ముందు బాధ్యతతో మాటలు మా ట్లాడాలి. బాధ్యత రహితమైన సభ్య సమాజం తలదించుకునే విధంగా మాటా డకూడదు. సభ్యత సంస్కారం కలిగి ఉండడం కూడా అవసరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని మీరు జీర్ణించలేకపోతూ ఇలాంటి నీచమైన ఆధారం లేని మాటలు మాట్లాడి విలువలు లేని రాజకీయాలు చేయడం మంచి ది కాదని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ఎర్రబోల్ రాజిరెడ్డి ఎన్ఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మత్ అలీ ఎన్ఎస్‌యు టౌన్ అధ్యక్షులు సాదుల సాయి ప్రతాప్, మోత్కూరు శ్రీనివా స్, తదితరులు పాల్గొన్నారు.

# జిపి కార్మికునీ మృతికి అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధుల సంతాపం

- అంత్యక్రియలకు 10 వెలు అందజేత



**మాగనూరు, జనవరి 20, (జనంసాక్షి):** మాగనూరు మండలం నేరడగం గ్రా మపంచాయతీ వర్కర్ జొల్లు సాయిలు మృతి చెందారు. వారి పార్థివ దేహంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు శ్రద్ధాంజలి గట్టించారు. ఈ సందర్భంగా మక్తల్ మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, మండల కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్‌లు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా మృతుని కుటుంబానికి ప్రభుత్వం తరఫున దహ న సంస్కరణల కోసం పదివేల రూపాయలను ఎంపీఓ విజయ లక్ష్మి, పంచా యతీ కార్యదర్శి తిమ్మప్పలు ప్రభుత్వం తరఫున ఆందించారు. ఈ కార్యక్రమం లో నేరడగం మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, గ్రామ అధ్యక్షులు కురువాఆనంద్. ఏఎం సి.డైరెక్టర్ బాలప్ప.గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆపార్ ఐడిలను వెంటనే పూర్తి చేయాలి



**నర్వ, జనవరి 20, (జనంసాక్షి):** నర్వ మండల కేంద్రంలో ఎంఈఓ రా మకృష్ణ ప్రతిభ, సూర్య విద్య మందిర్, గీత భారతి ప్రైవేట్ స్కూల్స్ తనఖీ చేయడం జరిగింది. ఆన్లైన్ వర్క్స్, అపార్ ఐడిలను వెంటనే పూర్తి చేయా లని పాఠశాలల యాజమాన్యలకు సూచించారు. తరగతి గదులు శుభ్ర ంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి, నర్సిములు ఎచ్ ఏం సత్య నారాయణ, శ్రీతేజ్, నరేష్ పాల్గొన్నారు.

# సనాతన ధర్మ పరిరక్షణ కోసం సమిష్టిగా పని చేస్తా

- మండల భజరంగ్ దళ్ సంయోజక్ వంశీ కృష్ణ



**మాగనూర్ జనవరి 20, (జనంసాక్షి):** హైందవ సనాతన ధర్మం పరిరక్షణ కోసం సమిష్టిగా పని చే స్తానని మాగనూర్ మండల భజరంగ్ దళ్ సంయో జక్ పుంజనూర్ వంశీ కృష్ణ అన్నారు. మండల అ ధ్యక్షుడుగా ఎన్నికైన ఆయన జనంసాక్షితో మాట్లా డుతూ హైందవ సంస్కృతి సాంప్రదాయాలను కా పాడతానని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో హైం దవ సంస్కృతిపై అనేక రకాల దాడులు జరుగుతున్నాయని అన్నారు. వాటిని సవాలుగా తీసుకొని అందరితో కలిసి సమిష్టిగా ఎదుర్కొంటామ ని అన్నారు. ప్రధానంగా గౌరక్షణ కోసం అత్యంత ప్రాధాన్యత ఇస్తా మని అన్నారు. హైందవ ఆరాధ్య దైవం గోమాత అన్నారు. వాటిని కబేళాల కు తరలించకుండా అడ్డుకుంటామని అన్నారు. ప్రజల్లో దైవ భక్తి పెం పొందించే కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జాతిని ఏకం చేసి సనా తన ధర్మాన్ని పరిరక్షిస్తామన్నారు.

# సిపిఎం రాష్ట్ర బహిరంగ సభను జయప్రదం చేయండి

- బి.పుంజనూర్ ఆంజనేయులు




**మాగనూర్, జనవరి 20, (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ మా ర్క్సిస్టు రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా ఈ నెల 25న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుంజనూర్ ఆంజనేయులు సీని యర్ నాయకులు భరత్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమ వారం మండల కేంద్రంలో మహాసభల గోడ పత్రికలను, కరపత్రాల ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగా ణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం సకల జనుల సంక్షేమ కోసం జరిగే సిపిఎం రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్ర దం చేయాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. అసమానతలు లేని సమా జం కోసం నిరంతరం పోరాడుతూ అణగారిన జాతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సిపిఎం మాత్రమేనని అన్నారు. పేద ప్రజ లకు నాణ్యమైన విద్య వైద్యం అందాలని, రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని భూమి లేని పేదలందరికీ భూమి పంపిణీ చేయాలని, వా రి సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చే స్తున్న సిపిఎం పార్టీకి ప్రజలు అండగా నిలబడాలని కోరారు. ఈ మహా సభలకు సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బీవీ రాఘవులు గారు సహా రాష్ట్ర నాయకత్వం హాజరవుతారని అన్నారు. 25 నుండి 28 వరకు 4 రోజుల పాటు మహాసభలు జరుగుతాయని ఈ మహాసభలలో గత పోరాటాలను సమీక్షించి భవిష్యత్ పోరాటాలకు ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. ఈ బహిరంగ సభకు నారా యణపేట జిల్లాలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చే యాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గోవిందరాజ్ నాయకులు కే నరసింహ నయుం గోవింద్ ఖాసిం శివ రాజ్ మంగలి సూర్య ప్రకాష్ది తరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలి

◆ ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు



మిడ్జిల్, జనవరి 20, (జనంసాక్షి): పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలను బాధ్యతగా పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, బైకుపై ప్రయాణించేవారు హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీటు బెల్టు ధరించాలి. సెల్ ఫోన్ మాట్లాడు తూ డ్రైవింగ్ చేయవద్దని మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని వాహనాలకు సంబం ధించిన సరైన పత్రాలను తమ వద్ద ఉంచుకొని రోడ్డుపై ప్రయాణం చేయాలని 0పలు సూచనలు చేశారు. ఎక్కువగా యువతనే ప్రమాదాల బారిన పడి చనిపోతున్నారని సరైన రోడ్డు భద్రత నియమాలను పాటించి రోడ్డు మరణాలను నివారించాలని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ మల్లేష్, వాహనదారులు సలీం, అంజిరెడ్డి రాజు, నరేష్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు

◆ యూత్ కాంగ్రెస్ నాయకులు బి.శివకుమార్



నాగర్కర్నూల్, జనవరి 20, (జనంసాక్షి): అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని యూత్ కాంగ్రెస్ నాయకులు బి. శివకుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 21 నుండి 24 వరకు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా ప్రవేశ పెట్టిన నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇళ్లు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డుల మంజూరు, ఇది వారికే రేషన్ కార్డు ఉండి కుటుంబ సభ్యులను చేర్చుటకు మీ గ్రామంలోని గ్రామ సభలో తెల్లని కాగితంపై రాసి ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ నాయకులు శివకుమార్ తెలిపారు.

## స్పృహ తప్పి పడిపోయిన వృద్ధురాలను కాపాడిన సిద్దిపేట పోలీసులు



కొమురవెల్లి జనవరి 20, (జనంసాక్షి): కొమురవెల్లి మల్లన్న భక్తులు అధిక సంఖ్యలో రావడంతో భక్తుల తాకిడికి తోట బావి చిన్న పట్నం వద్ద గుంపులో స్పృహతప్పి పడిపోయిన వృద్ధురాలను గమనించిన అక్కడే విధులు నిర్వహిస్తున్నాయా ఏఆర్ కానిస్టేబుల్ రజినీకాంత్ వెంటనే ఆమెను ఎత్తుకుని బయటకు వచ్చి పక్కనే ఉన్న మెడికల్ సిబ్బందిని పిలిపించి చికిత్స చేయించి స్పృహ వచ్చిన తర్వాత అక్కడ నుండి క్షేమంగా పంపించడం జరిగింది. చిన్న పట్నానికి వచ్చిన భక్తులు పోలీసులు అందిస్తున్న సేవలను కొనియాడి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ రామచంద్రరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్తీక్, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 13 నెలలు గడుస్తున్న అప్లికేషన్స్‌తో కాలయాపనా చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం

◆ కాంగ్రెస్ పాలనలో రోజుకో రైతు బలి
◆ తెలంగాణలో అన్నదాతల మరణ మృదంగం
◆ రైతాంగం గోసపుచ్చుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత



నంగునూరు, జనవరి 20, (జనంసాక్షి): నంగునూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి ఆకుబత్తిని రాము, నియోజకవర్గ విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, నంగునూర్మండల సమన్వయ కర్త తప్పేట పర్శరాములు, యువజ నాయకుడు ఆవుల పర్శరాములు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పరిపాలన పాడికేసింది. ఇంకా అప్లికేషన్స్ స్వీకరించే కాలం నడుస్తుంది అని, 6 గ్యారంటీలు, ఆటే పోయినవి, రైతుల కష్టాలు అట్లే ఉన్నవి. సంపూర్ణ రుణమాఫీ జడేలేదు అని.రైతు ఏడ్చిన రాజ్యం.ఎద్దు ఏడ్చిన వ్యవసాయం మంచిది కాదంటారు. ఆ సత్యాన్ని ఎరిగిన కేసీఆర్.. రైతు సంక్షేమమే లక్ష్యంగా పదేండ్లు రాష్ట్రాన్ని పాలించారు. దేశమే తెలంగాణ వైపు చూసేలా వ్యవసాయాన్ని పండుగ చేశారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో అంతా తలకిందులైంది. సగటున రోజుకో రైతు తనువు చాలిస్తున్నాడు. రుణమాఫీ అరకొరగా కావడంతోపాటు ప్రభుత్వం నుంచి పెట్టుబడి సాయమూ అందడం లేదు. సాగునీటి ఇక్కట్లూ తోడవడంతో దిగుబడి పడిపోయింది.

## గిరిజనుల భూమి జోలికి వస్తే సహించం

◆ భూకబ్జాదారులపై చర్య తీసుకోవాలి
◆ ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్



ఉర్కొండ, జనవరి 20, (జనంసాక్షి): మండలంలోని గుండ్లగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రెడ్యా తండ గిరిజనులకు సంబంధించిన భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి స్లాట్ బుక్ చేసుకోవడంతో తాహసిల్దార్ కార్యాలయం ముందు ఊరుకొండ మండల బిజెపి అధ్యక్షులు రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్టీ మోర్చా అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సాగు చేస్తున్న టువంటి గిరిజనుల భూములను కొంతమంది అక్రమార్కులు అక్రమంగా భూమిపై కోర్టులో కేసు ఉన్న స్లాట్ బుక్ చేయడంపై ఆయన తీవ్ర స్థాయిలో ఎమ్మార్వోపై మండిపడడం జరిగింది. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు కొనసాగిస్తామని హెచ్చరించడం జరిగింది కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, జిల్లా అధికార ప్రతినిధి వర్ధన్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయులు, వేణునాయక్, మిడ్జిల్ మండల అధ్యక్షులు నరేష్ నాయక్, కిసాన్ మోర్చా అధ్యక్షులు శేఖర్ రెడ్డిఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ నాయక్, ఊరుకొండ బూత్ అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, పూర్ణదీప్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, తదితరులు నాయకులు పాల్గొనడం జరిగింది.

## సంవిధన్ గౌరవ్ అభియాన్ కార్యాచరణపై సమావేశం



పెబ్బేరు, జనవరి 20, (జనంసాక్షి): భారతీయ జనతా పార్టీ నిర్వహించిన 'సంవిధాన్ గౌరవ్ అభియాన్' కార్యాచరణ నిమిత్తం బీజేపీ పట్టణ అధ్యక్షుడు కావలి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో సోమవారం పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ...భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం 26 నవంబర్ 2015న తొలిసారిగా రాజ్యాంగ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించిందని అప్పటి నుంచి ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటూ మనం రాజ్యాంగాన్ని గౌరవించుకుంటున్నామని అన్నారు. దేశంలోని ప్రతి పౌరుడికి రాజ్యాంగం అత్యంత పవిత్రమైనదని గత నెలలో భారత రాజ్యాంగం 75వ వార్షికోత్సవంపై పార్లమెంటు ఉభయసభల్లో సమగ్ర చర్చ జరిగిందని ప్రధానమంత్రి నేతృత్వంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ అంబేద్కర్ గౌరవార్థం పంచ తీర్థాల అభివృద్ధితో పాటు పేదలు, అణగారిన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాల ద్వారా చారిత్రాత్మక కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయని అన్నారు. ఈ నెల19, 20, జిల్లా వారీగా సంవిదన్ గౌరవ అభియాన్ కార్యశాల.

**22 23న ఎస్సీ ఎస్టీ బస్తీలలో సమావేశాలు**

24 25న కళాశాలలు హాస్టల్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్లో సంపర్క్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు రాజ్యాంగం పట్ల బిజెపి నిబద్ధతను యువతతో ప్రచారం 26న ప్రతి బూతులు గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం భారత రాజ్యాంగంలోని ప్రవేశిక, ఆదేశిక సూత్రాలను చదివి వినిపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రంగస్వామిగౌడ్, నరసింహ నాయుడు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పథకాల అమలుకు వడివడిగా అడుగులు

◆ నేటి నుంచి గ్రామ సభలు
◆ 26 జనవరి కోసం ఎదురుచూపులు

వనపర్తి, జనవరి 20, (జనంసాక్షి): స్థానిక సంస్థలు తరుముకొస్తున్న వేళ అధికార కాంగ్రెస్ పార్టీలో కొత్త గుబులు నెలకొంది. గత అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన ప్రధాన హామీ లైనా అమలు చేయకుంటే స్థానిక సంస్థలు తమకు దక్కవన్న భయం సర్కార్ పెద్దల్లో చోటుచేసుకొంది. అందుకే ఆరు గ్యారెంటీల్లో భాగమైన రైతుభరోసా, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను 26 జనవరి నుంచి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

**గ్రామ సభలు ఆమోదిస్తేనే అర్హుల జాబితా**

నేటి నుంచి ప్రారంభం కానున్న గ్రామ మున్సిపల్ వార్డుల సభల్లో జనవరి 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్న ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హుల జాబితాను ఎంపిక చేస్తారు. అయితే ఇంటింటికి తిరిగి తీసుకున్న వివరాల ప్రకారం సిద్ధం చేసిన జాబితాల్లో పేర్కొన్న లబ్ధిదారులు ఆయా పథకాలు పొందడానికి తగిన వారేనని గ్రామ సభ ఆమోదిస్తేనే వాళ్ళను అర్హులుగా ఎంపిక చేస్తారు .ఆ తర్వాత వాటిని ఆన్ లైన్‌లో నమోదు చేస్తారని జిల్లా అధికార యంత్రాగం చెబుతోంది.

**సంక్షేమ పథకాలు అర్హులకే అందడానికి ఏర్పాట్లు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే అదే విధంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వనపర్తి జిల్లా కలెక్టర్ కృత నిశ్చయంతో ఉన్నారు. అధికారులు సేకరిస్తున్న వివరాలను నోడల్ జిల్లా స్థాయి అధికారులతో వరుస సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. జనవరి 26 నుండి ప్రభుత్వం మంజూరు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి ప్రతిష్టాత్మక పథకాలు వాస్తవంగా అర్హులైన వారికే అందే విధంగా జనవరి 16 నుండి 20 వరకు క్షేత్రస్థాయిలో సర్వే చేయించారు. అందుకే సంబంధిత అధికార యంత్రాంగం నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో బిజీగా ఉన్నందున సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు కూడా చేశారు.వ్యవసాయ భూమి లేని నిరుపేద కుటుంబాలకు ఏడాదికి 12 వేల రూపాయలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు జిల్లాలో1,21,844 జాబ్ కార్డులున్నాయి. 2023-24 సంవత్సరంలో కనీసం 25 రోజులు ఉపాధి హామీ పథకంలో పని చేసి ఉండి, కుంట భూమి లేని కుటుంబాలు 49,354 ఉన్నట్లు గుర్తించారు. కాగా రైతు భరోసా ఇచ్చేందుకు వ్యవసాయ యోగ్యత కలిగిన భూములను గుర్తించారు. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం జనవరి 16 నుండి 20 వరకు జరిగిన సర్వేలో వ్యవసాయ యోగ్యం లేని భూములు, ఇళ్ల స్థలాలు, లే అవుట్లు, భూసేకరణ చేసిన స్థలాలు, ఎండోమెంట్ భూములు వంటివి గుర్తించి నివేదికలు సిద్ధం చేశారు. వాటన్నింటి వివరాలను నేటి నుంచి జరిగే గ్రామ సభల్లో ప్రదర్శిస్తారని, ఆమోదం పొందిన వాటిని కలెక్టర్‌కు సమర్పిస్తామని నోడల్ అధికారులు వెల్లడించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి

◆ మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం





**ఊర్కొండ, జనవరి 20, (జనంసాక్షి):** మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు ద్యాప వీరారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీసీఎంఎస్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పి వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోటీచేసి విజయం సాధించాలని, అభ్యర్థుల గెలుపుకు అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. జడ్చర్ల మాజీ శాసనసభ్యులు మహబూబ్నగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డా. చర్ల కోల లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఫిబ్రవరిలో 3 తేదీన నిర్వహించే కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రతి గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, మండల బిఆర్ఎస్ పార్టీ, సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు : షి టీమ్ పోలీసులు




**మక్తల్, జనవరి 20, (జనంసాక్షి):** ఉట్కూర్ మండలం, బిజ్వార్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలైన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు, క్రమ శిక్షణ, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ పాఠశాల, కళాశాలలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పాఠశాల, కళాశాలలో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి కాబట్టి అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే షీ టీం సెల్ నంబర్ 8712670398కి సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలైన గంజాయి, డ్రగ్స్‌కి దూరంగా ఉండాలని అన్నారు. కావున అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలు ఆడాలని, ఆటలు ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని తెలిపారు. ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు చెన్నయ్య, భరోసా టీమ్ దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల ప్రత్యేక సమావేశం



**మల్దకల్, జనవరి 20, (జనంసాక్షి):** పదవ తరగతి విద్యార్థులకు అమలు చేసిన మొదటి దశ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక 90 శాతం ఫలితాలతో సత్ఫలితాలను అందించిందని, రెండవ దశ కార్యాచరణ ప్రణాళికను కూడా చక్కగా అమలు చేసి విజయవంతం చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల నోడల్ అధికారి నరేష్ అన్నారు. సోమవారం మొదటి దశ అమలుపై నిర్వహించిన ప్రత్యేక పరీక్ష ఫలితాల సమీక్ష కొరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమరవాయి పదవ తరగతి విద్యార్థుల తల్లి దండ్రుల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మొదటి దశలో నిర్వహించిన 40 స్లీప్ టెస్టు ప్రత్యేక పరీక్షా ఫలితాలను డిజిటల్ మాధ్యమం ద్వారా ప్రదర్శిస్తూ సమీక్ష చేశారు. ప్రతి సబ్జెక్ట్‌లో విద్యార్థులు చేసిన ఒకే రకమైన తప్పులను తెలియజేస్తూ, ఏవిధంగా వాటిని సరిదిద్దుకొని మంచి మార్కులు సంపాదించుకోవాలో ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈ రెండు నెలలు తల్లి దండ్రులు విద్యార్థులకు ఎలాంటి పనులు చెప్పక చదువుకునే అవకాశాన్ని కల్పించాలన్నారు. ప్రత్యేక పరీక్షల్లో 90 శాతం ఫలితాలు సాధించడం శుభ పరిణామమని, రెండవ దశలో కూడా మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు. తల్లి దండ్రులతో పాటు ఉపాధ్యాయులు విష్ణు, అక్షితుడు, సుమలత, ఋషిరాజు, రవి, ఆనంద్‌లు పాల్గొన్నారు.

# లబ్దిదారుల ఎంపికకు నేటి నుంచి గ్రామ సభలు

◆ ఎంపిడివో జానయ్య

**కృష్ణ, జనవరి 20, (జనంసాక్షి):** రాష్ట్ర సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం కృష్ణ మండలం పరిధిలోని గ్రామాల్లో గ్రామ సభలు ఈ నెల 21 నుండి జనవరి 24 వరకు నిర్వహిస్తున్నట్లు మండల ఎంపిడివో జానయ్య తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలపై సభలో చర్చించి లబ్ధిదారులు ఎంపిక చేపడుతారన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, యువజన సంఘం సభ్యులు, మహిళా సంఘాలు, అందరూ పాల్గొనాలని తెలిపారు. గ్రామ సభలు జనవరి 21 మంగళవారం ఉదయం10 గంటలకు గురుజాల, గుడేబల్లూర్, చేగుంట, ఖాన్ దొడ్డి, 22 బుధవారం నాడు కున్సి, ముడుమాల్, ఐనాపూర్, తంగిడి, 23 గురువారం నాడు హిందుపూర్, మురహరిదొడ్డి, ఆలంపల్లి, కుసుమూర్తి, 24 శుక్రవారం రోజు కృష్ణ గ్రామంలో సభలు, నిర్వహిస్తున్నట్లు వివరించారు. గ్రామసభలు ఈ నాలుగు రోజులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కావున గ్రామస్తులు, రైతులు, పాల్గొని సమావేశాలను విజయంతం చేయాలని ఎంపిడివో జానయ్య తెలిపారు.



# కుంభమేళాకు బయలుదేరిన కల్వకుర్తి వాసులు




**కల్వకుర్తి, జనవరి 20, (జనంసాక్షి):** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో ఈ నెల 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరగనున్న జరగనున్న మహా కుంభమేళాకు కల్వకుర్తి పట్టణానికి చెందిన అరెకటిక కుటుంబ సభ్యులు బయలుదేరారు. 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా కుంభ మేళాలకు కల్వకుర్తి వాసులు బయలుదేరారు. హిందూ యాత్రికులు గంగా నది వద్దకు చేరుకొని చేసే వేడుకయే కుంభ మేళా. సూర్యుడు, బృహస్పతి (జూపిటర్) గ్రహం యొక్క స్థానాల ఆధారంగా ఈ వేడుక జరుపుకోవడం జరుగుతుంది. సూర్యుడు, బృహస్పతి సింహ రాశిలో ఉన్నప్పుడు కుంభ మేళాను నాసిక్‌లోని త్రయంబకేశ్వర్‌లోను, సూర్యుడు మేష రాశిలో ఉన్నప్పుడు హరిద్వార్‌లోను, బృహస్పతి వృషభ రాశిలో, సూర్యుడు మకర రాశిలో ఉన్నప్పుడు కుంభ మేళాను ప్రయాగలోను, బృహస్పతి, సూర్యుడు వృశ్చిక రాశిలో ఉన్నప్పుడు ఉజ్జయినిలోను నిర్వహించడం జరుగుతుంది. మహా కుంభమేళా బయలుదేరిన ఆరెకటిగా సోదరి సోదరీమణులు సోమాజీ రమణ, శీను, అల్లాజీ, శంకర్, రామచంద్ర జి. నర్సోజి, తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడ జిహెచ్‌ఎంపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి




**మాగనూరు, జనవరి 20, (జనంసాక్షి):** తుక్కుగూడ జిహెచ్‌ఎం కంబాలపల్లి రాములుపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఆవరణలో సోమవారం ఉపాధ్యాయులు స్వల్ప విరామ సమయంలో నల్ల బ్యాడ్జిల్లతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎం మురళీధర్ రెడ్డి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట స్వామి, యుటిఎఫ్ మండల అధ్యక్షులు రాఘవేంద్ర చారి, డిటిఎఫ్ మండల బాధ్యులు స్పందన, ఉపాధ్యాయులు సంధ్య, జమ్మన్న, రామకృష్ణ, ఆచారి, బాబు వెంకట్ రాములు, పిడి రాకేష్ శర్మ, ప్రాణేశాచారి, విజయలక్ష్మి, కళావతి, రామామహేశ్వరి దేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలను కబ్జా చేశారంటూ జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు



**మల్దకల్, జనవరి 20, (జనంసాక్షి):** మండల పరిధిలోని ఉలిగేపల్లి గ్రామ శివారులో గల సర్వే నెం 102, 103లో గతంలో నిరుపేదలకు 1995 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం 85మందికి ఇండ్ల స్థలాలు కేటాయించగా గ్రామానికి చెందిన కొందరు కబ్జాదారులు నిరుపేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలో అక్రమ కట్టడాలు జరుపుతున్నారని ఆరోపిస్తూ సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కార్యాలయాలలో ఉలిగేపల్లి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. కబ్జాదారుల నుండి ప్రభుత్వ స్థలాలను కాపాడి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని ఉలిగేపల్లి గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలిసి, ప్లాట్ల కబ్జాలపై విన్నపించారు. సానుకూలంగా స్పందించిన గద్వాల ఎమ్మెల్యే జిల్లా ఉన్నతాధి కారులకు ఫోన్ చేసి బాధితులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉలిగేపల్లి గ్రామస్తులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు.

# నేటి నుండి గ్రామసభలు

◆ ఎంపీడీవో రహమతుద్దీన్

**మాగనూర్, జనవరి 20, (జనంసాక్షి):** రేషన్ కార్డులు ఆత్మీయ రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లులకు సంబంధించి లబ్ధిదారుల జాబితాలను గ్రామ సభలలో వివరిస్తారని ఎంపీడీవో రహమతుద్దీన్ తెలిపారు. 21 నుండి 24వ తేదీ వరకు మండలంలోని 16 గ్రామ పంచాయతీలలో గ్రామసభ నిర్వహించి జాబితా తెలియపరుస్తారని అన్నారు.

## మాజీ ఎంపీ మంద జగన్నాథం పెద్దకర్మకు హాజరైన ఎమ్మెల్యే విజయుడు



**మానవపాడు, జనవరి 20, (జనంసాక్షి):** హైదరాబాద్‌లోని సోమవారం కెకె గార్డెన్‌లో జరిగిన కీర్తిశేషులు మాజీ ఎంపీ మంద జగన్నాథం పెద్దకర్మ దినం సందర్భంగా, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అనంతరం మంద శ్రీనాథ్‌ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పిదాం

◆ సీఆర్పీ అమీన్ రెడ్డి



**కృష్ణ, జనవరి 20 (జనంసాక్షి):** బడి ఈడు పిల్లలను పనులకు పంపకుండ బడిలో చేర్పించాలని సిఆర్పీ అమీన్ రెడ్డి అన్నారు. కృష్ణ మండలంలోని తంగిడి, కుసుమూర్తి, ఐనాపూర్‌లో సోమవారం సీఆర్పీ అమిన్ రెడ్డి ఆధ్వర్యంలో బడిబయట పిల్లల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 నుంచి 14 సంవత్సరాల వయసు గల బడి బయట బాలికలు ఉంటే కస్తూరిబా గాంధీ పాఠశాలలో బాలురులను పాఠశాలల్లో చేర్చించడం జరుగుతుందని తెలిపారు. అలాగే 15 నుంచి 18 సంవత్సరాలు వయసు గల పిల్లలు పదోతరగతి ఇంటర్ చదివి ఫెయిల్ అయి చదువు మానేసిన వారికి ఓపెన్ స్కూల్ విధానంలో అడ్మిషన్లు కల్పించడమే కాకుండా పరిక్ష ఫీజులు కూడా ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. గ్రామంలో ఎవరైనా ఇలాంటి బాల, బాలికలు ఉంటే 9666665253 నంబర్‌కు సమాచారం అందించాలని, వెంటనే వివరాలు నమోదు చేసుకుని పాఠశాలల్లో చేర్పించడం జరుగుతుందని సూచించారు.

## ఎమ్మెల్యే చొరవతో ఆదర్శంగా తయారైన పాఠశాల




**కృష్ణ, జనవరి 20, (జనంసాక్షి):** మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చొరవతో కృష్ణ మండలం ముడుమాల్ ఆదర్శంగా తయారైంది. బడి మనది భాధ్యత మనదే.. అన్న నినాదంతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీ హరి చొరవతో గత వారం రోజుల నుండి కృష్ణ మండలం ముడుమాల ప్రాథమిక పాఠశాలకు నేటితో కలరింగ్, పెయింటింగ్ పూర్తి అయ్యి ఆదర్శంగా తీర్చిదిద్దారు. ముడుమాల గ్రామ ప్రజల తరవున, విద్యార్థుల తల్లిదండ్రుల తరుపున, విద్యార్థుల తరుపున, పాఠశాల ఉపాధ్యాయ బృందం మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీ హరికి ప్రత్యేక కృతజ్ఞతలను ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ తెలిపారు.

# కష్టపడ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది





**శ్రీరంగాపూర్, జనవరి 20, (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడుతూ రాన్నున పంచాయతీ ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త కలిసికాటుగా పనిచేసి గెలిపించాలని కోరారు. ప్రజాపాలనలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకొని వెళ్ళాలని సూచించారు. కష్టపడ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది అని తెలియజేశారు రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల సిద్దేశ్వర్ అన్నారు. వారితో పాటు వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు బి రాములు యాదవ్, పెబ్బేర్ టౌన్ అధ్యక్షుడు కారుపాకుల వెంకటరాములు, కొత్తకోట మండల అధ్యక్షుడు బీచుపల్లి, పానగల్ మండల అధ్యక్షులు మధుసూదన్ రావు, శ్రీరంగాపూర్ టౌన్ అధ్యక్షుడు కుమ్మరి గోవిందు, కంబలాపూర్ మాజీ ఎంపిటిసి ఎల్ల స్వామి, మండల ఉపాధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్, మండల రైతు కమిటీ అధ్యక్షుడు రాముడు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, పట్టణ వైస్ ప్రెసిడెంట్ రామరాజు మండల సోషల్ మీడయా సోప్పరి రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా కందనూలు నిరంజన్ నియామకం

◆ ప్రభుత్వ వికలాంగుల ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా కందనూరు నిరంజన్



**నాగర్ కర్నూల్, ఆర్సీ, జనవరి 20, (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా వికలాంగుల ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘంలో ప్రధాన కార్యదర్శి పనిచేస్తున్న కందనూలు నిరంజన్‌ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వికలాంగుల విభాగం విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియమించారు. ప్రభుత్వ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఆయన వికలాంగుల సంఘంలో 18 సంవత్సరాల నుంచి వివిధ హెూదాలో పనిచేస్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న వికలాంగ ఉద్యోగుల హక్కుల కోసం క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సందర్భంగా వికలాంగుల జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా రెండవసారి ఎన్నికైన కందనూలు నిరంజన్ మాట్లాడుతూ, తనకు ఈ అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్త్రీ, శిశు వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వర్ కి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా రెండవసారి అవకాశం కల్పించినందుకు మరింత బాధ్యతతో పనిచేసి వికలాంగుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని కందనూలు నిరంజన్ చెప్పారు. ఆయన నియమకం పట్ల జిల్లా ప్రభుత్వ వికలాంగుల ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బీరం సుబ్బారెడ్డి, గౌరవ అధ్యక్షులు రవికుమార్, సంఘం గౌరవ సలహాదారులు కురుమయ్య, శ్రీకర్ రెడ్డి ఉపాధ్యక్షులు ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు భారతమ్మ, కార్యదర్శి మురళి, కోశాధికారి ప్రదీప్, ఏ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, యాదగిరి, కోటయ్య తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**నారాయణపేట, జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** ప్రజల కోసం అమలు చేసే ప్రభుత్వ పతకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ నారాయణపేట మున్సిపల్ వైస్ చైర్మన్ నందు నామాజీ అన్నారు. అనారోగ్యంతో చికిత్స పొందిన నారాయణపేట పట్టణం బురుడివాడికి చెందిన ఎస్.శంకర్‌కు సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరు అయిన 21 వేల 500 చెక్కును, అలాగే దన్వాడ మండలం కంసాన్ పల్లికి చెందిన శంక్రమ్మకు 22వేల 500 చెక్కును నందు నామాజీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో చికిత్స పొందినందున సిఎం రిలీఫ్ ఫండ్ కింద కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సహకారంతో మంజూరు అయ్యాయని నందు నామాజి తెలిపారు. పేద వ్యక్తికి సిఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సహాయం అందించిన మంత్రి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పతకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామయ్య గౌడ్, పట్టణ మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, హన్మంతు రావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## లహరి స్మారకంగా క్రీడాకారులకు జర్సిల పంపిణీ



**నారాయణపేట, జిల్లా ప్రతినిధి, జనవరి 20, (జనంసాక్షి):** నారాయణపేట మండలం కోటకొండ పిటి రమణ, నారాయణపేట కోర్టు డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరి దంపతుల కూతురు లహరి జన్మదినం శ్మారకంగా సందర్భంగా సోమవారం కోటకొండ పాఠశాలలో క్రీడాకారులకు వారు జర్సీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జివెచ్ఎం సునీత, ఉపాధ్యాయలు విద్యర్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మానవపాడులో అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



**మానవపాడు, జనవరి 20, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా, మానపాడు మండల కేంద్రంలోని, అప్పుల బాధ భరించలేక మానవపాడుకు చెందిన బొంకూర్ చంద్రశేఖర్ రెడ్డి వయస్సు (32) సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు మానవపాడు గ్రామ శివారులోని పంట పొలంలో పురుగుల మందు తాగడం జరిగిందని, స్థానికులు కుటుంబ సభ్యులు హుటాహుటిన అలంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగిందని అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడు అని ఎస్ఐ చంద్రకాంత్ తెలిపారు. కుటుంబ ఖర్చులకోసం సుమారు రూ 6 లక్షల వరకు అప్పు చేశాడు. చేసిన అప్పులు తీర్చడానికి అవకాశం లేనందున మనస్థాపం చెంది చంద్రశేఖర్ రెడ్డి పురుగుల మందు తాగి మృతి చెందాడని తెలిపారు. మృతుడి భార్య హారిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది అని తెలిపారు. మృతుడికి ముగ్గురు పిల్లలు సంతానం ఉన్నారని తెలిపారు.

# దళితులపై దాడి చేసిన వారిని అరెసు చేయాలి

◆ మాలల చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు మూలే కేశవులు



వీపనగండ్ల, జనవరి 20, (జనంసాక్షి): వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన దళిత మాల మూలె నరసింహ వయసు (65) తలపై రాయితో దాడి చేసి గాయపరిచిన నిందితులైన తెలుగు ముదిరాజ్ బోడ అంజి, వెంకట్ రెడ్డి తండ్రి జోగిరెడ్డి, ముదిరాజ్ శివుడు అలియాస్ మగధీరపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మూలె కేశవులు డి.ఎస్.పిని పత్రికా ముఖంగా ద్వారా కోరుతున్నాము అన్నారు. ముగ్గురు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా దౌర్జన్యంగా ఇంటికి వెళ్లి మూకుమ్మడి దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు.దళితుడైన మాల మూలె నరసింహకు బోడ అంజి ఒకరికి ఒకరు ఆర్థిక లావాదేవీలు ఉన్నాయని డబ్బులు అడగడానికి దళితుడైన మాల నరసింహ ఇంటికి వసూలు చేసుకోవడానికి ముగ్గురు వ్యక్తులు పోయి డబ్బులు ఇవ్వమని అడగడంతో మాటకు మాట పెరగడంతో ముగ్గురు వ్యక్తులు కులం పేరుతో దూషిస్తూ దళితుడైన నరసింహ తలపై రక్తం వచ్చేటట్లుగా దాడి చేశా రని తెలిపారు.



తల నుండి అధిక రక్తస్రావం కావడంతో చికిత్స కోసం హైదరాబాద్ తరలించినట్లుగా తెలిపారు. సమస్య ఉంటే పెద్దమనుషుల సమక్షంలో కానీ పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించుకోవాలి దాడి చేయడం సరైన చర్య కాదని నిందితులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిందితులను శిక్షించాలని బాధితునికి సరైన న్యాయం చేయకపోతే మాలల చైతన్య సమితి ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

# ప్రధాని నరేంద్రమోదీ సంక్షేమ పాలనే రాజ్యాంగానికి ప్రతీక

◆ బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ



వనపర్తి బ్యూరో, జనవరి 20, (జనంసాక్షి): ప్రధాని నరేంద్రమోదీ సంక్షేమ పాలనే రాజ్యాంగానికి ప్రతీక అని వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో బిజెపి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యాశాల నిర్వహించారు. ఈ కార్యాశాలలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 2015 నవంబర్ 26న తొలిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించి ప్రతిఏటా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, దేశంలోని 140 కోట్ల మంది ప్రజలకు రాజ్యాంగం పవిత్రమైనది సర్వోన్నతమైనదని, శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో లోక్ సభ రాజ్యసభలో రాజ్యాంగంపై ప్రత్యేక చర్చ జరిగిందని ప్రధాని నరేంద్ర మోడీ, నాయకత్వంలో రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ గౌరవార్థం పంచ తీర్థలు జన్మస్థలం-మావు మహారాష్ట్ర, శిక్షా భూమి లండన్,దీక్షా భూమి నాగపూర్, చైతన్య భూమి ముంబై మరియు మహా పరినిర్వాన్ ఢిల్లీలను అభివృద్ధి చేస్తున్నామని రాజ్యాంగం వర్తమానానికి, భవిష్యత్తుకు మార్గదర్శని నేటి ప్రతి పౌరుడి ఏకైక లక్ష్యం అభివృద్ధి చెందిన భారత దేశాన్ని నిర్మించడమే నన్న మోదీ మాటలను ఆచరణలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. 1.జనవరి 20,21 తేదీలలో జిల్లాల వారీగా సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యాశాల నిర్వహణ. 2.22,23 తేదీలలో ఎస్సీ, ఎస్టీ, బస్తీలలో సమా వేశాల నిర్వహణ. 3.24,25 తేదీలలో కళాశాలలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, హాస్టల్ల సంపర్క్ రాజ్యాంగం పట్ల బీజేపీ నిబద్ధతను యువతకు వివరించాలి. 4.. 26న ప్రతి పోలింగ్ బూత్‌లో గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం, భారత రాజ్యాంగంలోని ప్రవేశిక, ఆదేశిక సూత్రాలను చదివి వినిపించాలి. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రామన్ గౌడ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు చిత్తారి ప్రభాకర్ యో మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, సుమిత్రమ్మ కార్యదర్శి కే.శివారెడ్డి ముప్పూరి చెన్నయ్య జిల్లా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్ మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గంధం ప్రవీణ్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, మోర్చాల నాయకులు కృష్ణ గౌడ్, నరసింహనాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్, మండల అధ్యక్షులు విష్ణువర్ధన్, కావలి క్రాంతి నాయుడు, బాలు నాయక్, పట్టణ యువమోర్చా అధ్యక్షులు ఎద్దుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

◆ ఉట్కూరు ఎస్ఐ కృష్ణంరాజు



మక్తల్, జనవరి 20, (జనంసాక్షి): విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు, మహిళల రక్షణ చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి ఊట్కూర్ ఎస్సై కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఊట్కూర్ మండలంలోని పెద్ద జెట్రం గ్రామం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించారు. అలాగే మీ ఇండ్లలో వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని తల్లిదండ్రులకు విద్యార్థులు సూచించాలని ప్రతి ఒక్కరిచే రోడ్డు భద్రత నియమాలపై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది అని తెలిపారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్కూర్ ఎస్సై కృష్ణంరాజు, పోలీసులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో నేటి నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహణ

◆ గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు
◆ గ్రామ సభల్లోనూ దరఖాస్తు తీసుకుంటాం
◆ కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 20, (జనంసాక్షి): నారాయణపేట జిల్లాలోఈ నెల 21నుండి 24 వరకు గ్రామ సభల నిర్వ హణకు విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగినదని, దరఖాస్తు తీసుకుంటామని, లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, జిల్లా ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చేరేలా పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నట్లు, అందుకు గాను ఈ నెల16 నుండి 20 వరకు క్షేత్ర స్థాయి దరఖాస్తు లు పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందనీ జిల్లా ప్రజలు సహకరించాలని జిల్లా తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎంపిడిఓలను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# ఎఫ్ఎంజిఈలో విశాల్ ప్రతిభ



నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 20, (జనంసాక్షి): దేశ వ్యాప్తంగా జరిగిన ఎఫ్ఎంజిఈ పరీక్షలో నారాయణపేట మండలం కోటకొండ గ్రామానికి చెందిన పగుడాకుల విశాల్ ప్రతిభ కనబరి ఉత్తిర్నుడయాడు. దేశ వ్యాప్తంగా 45 వేల మంది డాక్టర్లు ఎఫ్ఎంజిఈ పరీక్షలు రాస్తే అందులో కేవలం 13 వందల మంది మాత్రమే ఉత్తీర్ణులైనారు.అందులో విశాల్ ఉండడం విశేషం. విశాల్ ప్రతిభను గ్రామస్తులు, పెద్దలు అభినందించారు.

# యువత నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి

◆ కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగార్జున
◆ స్వామివివేకానంద సేవా బృందం ఆధ్యక్షుడు శివ కుమార్
◆ కళాశాల ఉత్తమ విద్యార్థికి అవార్డు అందజేత




కల్వకుర్తి, జనవరి 20, (జనంసాక్షి): కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం మై భారత్ జిల్లా యువజన క్రీడా సర్వీసులు శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో యువత నాయకత్వం, సమాజ అభివృద్ధి పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనీకి ముఖ్య అతిథిగా కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున విచ్చేసి మాట్లాడారు. సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ యువత మద్యం, మత్తు పదార్థాలకు బానిస కావొద్దు అని ఉన్నత చదువులు చదివి సమాజానికి ఉపయోగపడాలి అని ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమల్లో పాల్గొనాలి అని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ యువత చదువుతో పాటు క్రీడలు, ఏఐ టెక్నాలజీ పై దృష్టి సాధించాలి అని సూచించారు. అనంతరం కళాశాలలో ఉత్తమ విద్యార్థి వెంకటేష్‌కు అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వేణు, లెక్చరర్స్ సదానందం గౌడ్, రమాకాంత్, బీమేష్, రాజేష్, శ్రీనివాస్, లక్ష్మికాంత్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల ఐక్యత కోసమే "లైవ్"

◆ లైవ్ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా భరత్ చౌహాన్ నియామకం
◆ లంబాడి జాతి అభివృద్ధి కోసం పాటుపడతానని వెల్లడి
◆ రాష్ట్ర బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు డా" రాజ్ కుమార్ జాదవ్ కు కృతజ్ఞతలు



బాలానగర్, జనవరి 20, (జనంసాక్షి): లంబాడి ప్రజల జాతి ఐక్యమత్యం, అభివృద్ధి కోసమే లంబాడీల ఐక్యవేదిక (లైవ్) నిరంతరం కృషి చేస్తుందని నూతనంగా ఎన్నికైన లైవ్ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి భరత్ చౌహాన్ అభిప్రాయపడ్డారు. సోమవారం తన అపాయింట్మెంట్ లెటర్‌ను మీడియాకు విడుదల చేస్తూ మాట్లాడారు. ఇప్పటికీ అనేక ప్రాంతాలలో లంబాడి ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, జాతి ఉనికి కోసం, రాజకీయ హక్కుల కోసం పోరాడుతామని స్పష్టం చేశారు. లైవ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ నాయకత్వంలో ప్రతి జిల్లాలో, ప్రతి మండలాల్లో, ప్రతి నియోజకవర్గాలలో లైవ్ విభాగాలు ఎన్నిక కావడం జరుగుతుందని, తన ఆధ్వర్యంలో కూడా లైవ్ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. తనకి అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్ తదితరులకు భరత్ చౌహాన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తమ ఆధ్వర్యంలో లంబాడీ యువతను మేల్కొలిపి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## హక్కుల సాధనకు గౌడ కులస్తులు పోరాడాలి

◆ గౌడ సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్



మఖ్తల్, జనవరి 20, (జనంసాక్షి): హక్కుల సాధనకు గౌడ కులస్తులు ఐక్యంగా పోరాడాలని గౌడ సంఘం జిల్లా కన్వీనర్ మహేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గౌడ కులస్తులు రాజకీయ పార్టీలకు అతీతంగా కల్లుగీత వృత్తి, రక్షణ, రాజ్యాధికారం సాధనకు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌడ కులస్తులు భారీ సంఖ్యలో పోటీ చేసి గెలవాలని కోరారు. కులవృత్తి రక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజావాణికి 25 ఫిర్యాదులు



నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 20, (జనంసాక్షి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెంషాలం ఆర్డీవో రామచంద్ర, ఏవో జయసుధ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి పెద్దపీట ఎమ్మెల్యే నాగర్ కర్నూల్



తాడూర్, జనవరి 20, (జనంసాక్షి): ఈ రోజు తాడూర్ మండల కేంద్రంలో మండలానికి సంబంధించిన 21 మంది రైతులకు ప్రభుత్వ సబ్సిడీ కింద మంజూరు అయిన స్ప్రింక్లర్లను ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతాంగానికి పెద్ద పీట వేస్తుందని, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రుణమాఫీ కింద 24 వేల కోట్ల రూపాయలు వెచ్చించిందని, సన్న వడ్లకు బోనస్ ఇచ్చిందని, ఎలాంటి షరతులు లేకుండా రైతుల నుండి ధాన్యం కొనుగులు చేసిందని, వ్యవసాయ యాంత్రీకరణను రైతాంగానికి మరింత దగ్గర చేయడానికి ప్రయత్నిస్తుందని, ఇంకా ఈ నెలలోనే రైతు భరోసా కింద ఒక్కో ఎకరానికి ఏడాదికి 12వేల రూపాయలు జమ చేయ బోతుంది. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రజా ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సంబంధిత అధికారులు, నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమణ రావు, తాడూర్ మండల పిఏసీయస్ ఛైర్మన్ రామచంద్రా రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వినోద్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, పాల్గొన్నారు.

# పేటకు చేరుకున్న ముదిరాజ్ ప్రజా చైతన్య బస్ యాత్ర



నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 20, (జనంసాక్షి): ముదిరాజ్ ప్రజా చైతన్య బస్సు యాత్ర సోమవారం నారాయణ పేట నియోజక వర్గ కేంద్రానికి చేరుకుంది. యాత్ర సభ్యులను స్థానిక ముదిరాజ్ సంఘాల జిల్లా ముఖ్య నాయకులు, వివిధ పార్టీల నాయకులు ఘనంగాస్వాగతం పలికారు. అనంతరం బైక్ ర్యాలీ స్థానిక చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ ,సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు పూల మాలలు వేసిన నివాళులు అర్పించారు. యాత్రను ఉద్దేశించి జిల్లా ముదిరాజ్ అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ, యువకులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోశించినట్లు నేడు యువత మన జాతి కొరకు సంఘాలు ఏవైనా ముఖ్య అంశం అయిన రిజర్వేషన్ కోసం కష్టపడాలని డా.శివ ముదిరాజ్ బృందాన్ని ఆదర్శంగా తీసుకోవాలనీ అన్నారు. డా.శివ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజుల ప్రధాన డిమాండ్లు అయినటు వంటి బిసి డి నుండి బిసిఏలోకి రాకపోవడం వల్ల ప్రస్తుతం జరుగుతున్న ఆర్థిక నష్టాలను, సామాజిక వెనకబాటు తనం, రాజకీయ వెనకబాటు తనం గుర్చి చెప్తూ వాటి రూపుమాపాలనే ఉద్దేశ్యంతో యాత్ర చేస్తున్నా మని దానికి యువ ముదిరా జుల తోడ్పాటు ఎంతో కీలకమన్నారు. తర్వాత రాష్ట్ర ప్రభుత్వంను ఉద్దేశించి పండగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని వేదిక నుండీ కోరడం జరిగిందన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క పార్టీ కూడా ముదిరాజ్ సోదర, సోదరీమణులకు ఖచ్చితంగా అధిక సంఖ్యలో టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. యాత్రకు సంఘీభావం తెలుపుతూ సహకరించిన కుల పెద్దలు, వివిధ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ బస్ యాత్రలో బ్రహ్మం ముదిరాజ్, సాయికిరణ్ ముదిరాజ్, మహేష్ బాబు ముదిరాజ్, దశరథం ముదిరాజ్, మురళి ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్ ఉన్నారు.

# సిపిఎం పార్టీ నాల్గవ మహాసభను జయప్రదం చేయండి




మఖ్తల్, జనవరి 20, (జనంసాక్షి): భారత కమ్యూనిస్టు పార్టీ మార్కిస్టు రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గోవింద్ రాజ్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం మక్తల్ మండల కేంద్రం లోని దాసర్ దొడ్డి గ్రామంలో మహాసభల గోడ పత్రికలను, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం సకల జనుల సంక్షేమ కోసం ఈ నెల 25వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పీఎస్ఆర్ గ్రౌండ్‌లో నిర్వహించే సిపిఎం రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. అసమానతలు లేని సమాజం కోసం నిరంతరం పోరాడుతూ అణగారిన జాతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సిపిఎం మాత్రమే నని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య వైద్యం అందాలని, రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని, భూమిలేని పేదలందరికీ భూమి పంపిణీ చేయాలని, వారి సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేస్తున్న సిపిఎం పార్టీకి అండగా నిలబడాలని కోరారు. ఈ మహాసభలకు సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బీవీ రాఘవులు, సహా రాష్ట్ర నాయకత్వం హాజరవుతారని అన్నారు. 25 నుండి 28 వరకు 4 రోజుల పాటు మహాసభలు జరుగుతాయని అన్నారు. ఈ మహాసభలలో గత పోరాటాలను సమీక్షించి భవిష్యత్ పోరాటాలకు ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం వెంటనే ప్రారంభించాలన్నారు. ఈ బహిరంగ సభకు మక్తల్ మండలంలోని ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి అశోక్, శివప్ప, ఎల్లప్ప, అంజప్ప, శంకరప్ప, అబ్దుల్ పాల్గొన్నారు.

## రైతుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే

◆ తిరోగమనం వైపు వ్యవసాయ రంగం
◆ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి, జనవరి 20, (జనంసాక్షి): రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి సర్కార్ అవలంబిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాల వల్ల తెలంగాణలో బంగారం లాంటి వ్యవసాయం తిరోగమనం దిశగా నెట్టివేయబడిందని అన్నారు. విలేకరులతో మాట్లాడిన నిరంజన్ రెడ్డి పలు అంశాలను ఇలా ప్రస్తావించారు. మొన్న ఆదిలాబాద్‌లో ఒక రైతు బ్యాంకులో, నిన్న ఇంకో రైతు రాథోడ్ గోకుల్ ఆదిలాబాద్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. నేడు జోగులాంబ -గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రంలో బొంకూరు శేఖర్ రెడ్డి అనే మిర్చి రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పంట పెట్టుబడికి డబ్బులు లేక, పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక, ప్రభుత్వ పంటల కొనుగోళ్లు లేక రైతులు అప్పుల పాలవుతున్నారు. పదేళ్ల కాలంలో రూ.4.5 లక్షల కోట్లతో కేసీఆర్ వ్యవసాయ రంగానికి చేయూత అందించారు.11 విడతల్లో రైతుబంధు కింద నేరుగా రైతుల ఖాతాలకు రూ.73 వేల కోట్లు జమ చేశారు. అబద్దపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసింది.ఆత్మవిశ్వాసంతో తలెత్తుకుని తిరుగుతున్న రైతుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసింది. ఏడాదిలో 400 కు పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నా ప్రభుత్వంలో చలనం లేదు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి. రైతు బంధు నిధులివ్వడానికి సాకులు వెతకడమే కాకుండా ఖరీఫ్ పంట సాయం ఎగ్గొట్టడానికి కుయుక్తులు పన్నుతున్నారు. ఒక ఎకరంలోపు భూమి కలిగిన రైతులంతా వ్యవసాయ కూలీలేనని, భూములేని నిరుపేదలతో పాటు వారికి కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు .తామిచ్చిన ఆరు గ్యారెంటీలను సంపూర్ణంగా అమలు చేయలేమని చెంపలేసుకొని ప్రజలకు క్షమాపణలు కోరాలని హితవు పలికారు. ఎన్నికల సందర్భంగా అలవికాని హామీలిచ్చి, ఇప్పుడేమో ముఖ్యమంత్రితో పాటుగా మంత్రులందరు రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగాలేదనడం దివాళాకోరు తనానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

◆ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





మక్తల్, జనవరి 20, (జనంసాక్షి): అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు అధైర్య పడవద్దని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం ఉట్కూర్ మండల కార్యాలయంలో గ్రామ సభ టీం సభ్యుల సన్నాహక సమావేశానికి జిల్లా కలెక్టర్ హాజరై పలు సూచనలు చేశారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుంచి జరిగే గ్రామ సభల్లో ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసాకు సంబంధం చినటువంటి లబ్ధిదారుల జాబితాలను చదివి వినిపించి, ఈ జాబితాలో పేర్లు రానీ లబ్ధిదారులు ఎవరైనా ఉంటే, గ్రామ సభలో వారి నుండి దర ఖాస్తు తీసుకోవాలని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని గ్రామ సభకు హాజరు కాని వారు ఎవరైనా ఉంటే మండల కేంద్రంలో ఉండే ప్రజాపాలన సేవా కేంద్రాలలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఈ కార్యక్రమాల గురించి గ్రామసభలలో సమగ్రంగా వివరించి ఎలాంటి ఇలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ సభలో ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని గ్రామసభలో వచ్చిన దరఖా స్తులను ఒక రిజిస్టర్లో నమోదు చేసుకోవాలని, గ్రామసభ అనంతరం తదుపరి డాటా ఎంట్రీ చేయించాలని కలెక్టర్ తెలియజేశారు, ఈ సమా వేశానికి మండల తాసిల్దార్ చింత రవికుమార్, ఎంపీడీవో ధనంజయ గౌడ్, ఏవో గణేశ్ రెడ్డి, ఎంపీ ఓ, రాజు వివిధ గ్రామాల కార్యదర్శులు, వ్యవ సాయ శాఖ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా, సంక్షేమ పథకాలు, అందించాలి

◆ కృష్ణ మండల బిజెపి నాయకులు



**కృష్ణ, జనవరి 20, (జనంసాక్షి):** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు నిష్పక్షపాతంగా అందేలా చర్యలు తీసుకోవాలని కృష్ణ మండల బిజెపి నాయకులు స్పష్టం చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ గత పది సంవత్సరం కాలం నుంచి లబ్ధిదారులు, కొత్త రేషన్ కార్డుల కొరకు ఆశతో ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రేషన్ కార్డుల మంజూరు ఆలస్యమైందని విమర్శించారు. అర్హులైన వారినీ గుర్తించి రేషన్ కార్డులు అందించడమే కాకుండా దరఖాస్తు చేసుకోని, పేదవారికి కూడా ఈ అవకాశాన్ని కల్పించాలన్నారు. అలాగే, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి వారికి జీవితంలో నిలువని భరోసా కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన వాదనలు ఈ అంశంలో ప్రతిఫలించాలని, సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో, జిల్లా ఉపాధ్యక్షులు సోమ శేఖర్ గౌడ్ జాతీయ కౌన్సిలర్ సభ్యులు అమర్ దిక్షిత్, జిల్లా మహాసంపర్క అభియాన్ చైర్మన్ నాయకులు జి మజ్జిగ సురేష్, కృష్ణ మరియు ఉమ్మడి మాగనూర్ మండల అధ్యక్షులు నల్లే నరసప్ప, మాజీ అధ్యక్షుడు జి. శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి దండు రాఘవేంద్ర, కృష్ణ మాజీ సర్పంచ్ డీకే కిష్టప్ప, మాజీ ఉపసర్పంచ్ కే బాలరాజు కున్నీ, బారతియ జనతా పార్టీ తరపున డిమాండ్ చేశారు.

# గో ఆధారిత వ్యవసాయంపై నేడు అవగాహన సదస్సు



**మక్థల్, జనవరి 20, (జనంసాక్షి):** గో ఆధారిత వ్యవసాయంపై ఈనెల 21వ తేదీ మంగళవారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రఘు ప్రసన్న భట్, రవీందర్ రెడ్డి, కావలి వెంకటేష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సదస్సు దాసర్ దొడ్డి రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న రవీందర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రం లో నిర్వహిస్తామని తెలిపారు. ఈ సదస్సుకు క్షేత్ర గో సేవా ప్రచారక్ ఆకుతోట రామారావు, డిఏఓ సుధాకర్ డాక్టర్ సురభి శ్రీనివాస్ పాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సుకు రైతులు అధిక సంఖ్యలో హాజరై ప్రకృతి వ్యవసాయంలో ఉన్న ప్రయోజనాలు తెలుసుకొవడానికి చక్కటి వేదిక అని నిర్వహకులు రఘు ప్రసన్న బట్, రవీందర్ రెడ్డి, కావలి వెంకటేష్ తెలిపారు.

# సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

◆ సిపిఎం మండల కార్యదర్శి డి. బాల్ రెడ్డి



**వీపనగండ్ల, జనవరి 20, (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంలో సిపిఎం రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మహనీయుల సాక్షిగా విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి.బాల్ రెడ్డి మాట్లాడుతూ...భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) 4వ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 నుంచి 28 వరకు 4 రోజుల పాటు జరుగుతున్నాయని తెలిపారు. మహాసభలలో గత మూడు సంవత్సరాలలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసిన పోరాటాలను సాధించిన విజయాలను చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం జరిగే ఈ మహాసభలకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకరాత్,బీవీ రాఘవులు, విజయ రాఘవన్ తో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం 25న జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారని చెప్పారు. వీపనగండ్ల మండలం నుండి కూడా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మురళి, మండల కమిటీ సభ్యులు సి. హెచ్ వెంకటయ్య,ఆశన్న, ఈశ్వర్, పార్టీ సీనియర్ నాయకులు బాలస్వామి, పార్టీ నాయకులు వెంకటేష్ గౌడ్, శీను, రామకృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# విరసం సభలను విజయవంతం చేయండి



**గద్వాల నడిగడ్డ, జనవరి 20, (జనంసాక్షి):** ఫిబ్రవరి 8,9 తేదీల్లో కర్నూల్‌లో జరుగబోయే విరసం రాష్ట్ర స్థాయి సభలూ సాహిత్య పాఠశాలను విజయవంతం చేయాలని విరసం, వివిధ ప్రజా సంఘం నాయకులు అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సోమవారము కరపత్రంలని విడుదల చేసిన అనంతరం వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రచయిత సారంగ పాణి, టీపీఎఫ్ శంకర ప్రభాకర్, బిఆర్ఎస్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, పెన్షనర్స్ యూనియన్ అధ్యక్షులు అబ్దుల్ బాబు, బహుజన రాజ్య సమితి వినోద్, సిఎల్‌సి సుభాన్, బీఆర్ఎస్ విద్యార్థి నాయకుడు పల్లయ్య, పిఏవి ఇక్బాల్ పాషా, ధరణి అనుమంతు, సిపిఐ రంగన్న, ఆశన్న, బీఆర్ఎస్ హనుమంతు, సిఎంఎస్ రేవతి, రైతు సంక్షేమ సంఘం కృష్ణయ్య, బిఎస్‌పి అతిఖుర్ రహేమాన్, ఎమ్మార్పీఎస్ రహేమతుల్లా పాల్గొన్నారు.

# రుణమాఫీపై స్పష్టత లేని కాంగ్రెస్ ప్రభుత్వం

◆ మాట మరచి మాట్లాడుతున్న రేవంత్ ప్రభుత్వం
◆ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న వెంకటేశ్వర్ రెడ్డి



**వనపర్తి బ్యూరో, జనవరి 20, (జనంసాక్షి):** ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని, ఇప్పుడు ఏమాత్రం స్పష్టత లేని సమాధానాలు చెబుతున్నారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం టీచర్స్ కాలని గల తన నివాసంలో ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లడుతూ ప్రతి కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ ఇవ్వాలని, రెండు లక్షల పైన ఉన్న వారికి కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఏకకాలంలో రుణమాఫీ చేస్తానని మేనిఫెస్టోలో రెండు లక్షలు పొందుపరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాళ ఆ మాట మరచి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ ఎక్కడ కూడా పూర్తి కాక రైతులు ఆవేదన గురి అవుతున్నారని తెలిపారు. ఈ విషయంపై వ్యవసాయ శాఖ మంత్రి స్పందించి రైతాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత వారిపై ఉందని, ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని గుర్తుచేశారు.

# తల్లిదండ్రులారా! బడి బయట ఉన్న పిల్లలని బడిలో చేర్పించండి

◆ మండల విద్యాధికారి నరసింహా



**వీపనగండ్ల, జనవరి 20, (జనంసాక్షి):** బడి బయట పిల్లల సర్వేలో భాగంగా సోమవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో తూముకుంటలో బడి బయట పిల్లల ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నరసింహా చదువు యొక్క ప్రాముఖ్యత తెలియజేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను అవగాహన కల్పించి విద్యార్థులను పనిలో పెట్టుకోకుండా పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ఇంటి పరిస్థితుల వలన విద్యార్థి మధ్యలో చదువులు మానొద్దని సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం అమలు చేస్తుందని తెలిపారు. బడి బయట పిల్లల సర్వే ఈ నెల 25వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. అదేవిధంగా రంగవరం గ్రామంలో సిఆర్‌పి వెంకటేష్ బడి మధ్యలో మాన్పించిన తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి బడికి పంపించాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, సి.ఆర్.పి నాగరాజు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలి

◆ గ్రామసభలను విజయవంతం చేయాలి
◆ చారకొండ ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్



**చారకొండ, జనవరి 20, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలపై మండలంలో ఈనెల 21 నుంచి 23 వరకు నిర్వహించే గ్రామసభలను విజయవంతం చేయాలని ఎంపీడీవో ఇస్సాక్ హుస్సేన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు గ్రామసభలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ మాట్లాడారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ నెల 21న మర్రిపల్లి, శాంతిగుడెం, సారంబండతండా, కమల్ పూర్, గోకారం, చంద్రాయన్‌పల్లి, 22న చాంకొండ, శేరిఅప్పారెడ్డిపల్లి, జేపల్లి, అగ్రహారంతండా, రామచంద్రాపురం, 23న, తుర్కలపల్లి, తిమ్మాయిపల్లి, ఎర్రవల్లి, గైరాన్ తండా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామసభల్లో వివిధ పథకాలకు సంబందించిన వివరాలను ప్రకటించడం జరుగుతుందని అన్నారు. అర్హత కలిగిన వారు వివిధ పథకాలకు గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేష్, కార్యదర్శులు పాల్గొన్నారు.

# జూపల్లి గ్రామంలో ముగిసిన క్రీడోత్సవాలు

◆ విజేతలకు బహుమతులు అందజేసిన నేతలు



**చారకొండ, జనవరి 20, (జనంసాక్షి):** స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని గాంధీజీ యువజన సంఘం, వాలీబాల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వారోత్సవాలు జరుపుకోవడం జరిగింది. వారం రోజులపాటు వాలీబాల్ టోర్నమెంట్, ఉపన్యాసం, వ్యాసరచన, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. వాలీబాల్ టోర్నమెంటులో విద్యానగర్ టీంకు మొదటి బహుమతిగా పదివేల కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్.కె ముస్తఫా, డిసిసి ఉపాధ్యక్షులు వెంకటయ్య యాదవ్, అదేవిధంగా జూపల్లి సన్రైజర్స్ టీంకు రెండవ బహుమతి పొందిన విజేతలకు జూపల్లి మాజీ ఉపసర్పంచ్ కే జగపతి ఐదువేల, గాంధీజీ యువజన సంఘం అధ్యక్షులు నాయిని పరంజ్యోతి షీల్డ్స్ అందించడం జరిగింది. సత్య హరిచంద్ర ఫౌండేషన్ అధ్యక్షులు రాములు యాదవ్, తెలంగాణ ఉద్యమ నేత బొజ్జయ్య, ఎండి బిక్కన్, గిరి యాదవ్, మల్లేష్, ముదిరాజ్, నరేష్ గాంధీజీ యువజన సంఘ సభ్యులు సిరాజ్, మల్లేష్, మహేష్, చత్రపతి, జూపల్లి వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు వెంకటేష్, హుస్సేన్, ఇర్ఫాన్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

## మండల బిజెపి నూతన అధ్యక్షుడుకి ఘనంగా సన్మానం



**కృష్ణ, జనవరి 20, (జనంసాక్షి):** కృష్ణ, ఉమ్మడి మాగనూరు మండలాలకు భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా నియమించబడ్డ నల్లె నరసప్ప కున్సీ గ్రామం వీళ్లకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానం బ్రాహ్మణవడిలో, బ్రాహ్మణ సమాజం నుండి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు శ్రీ అమర్ కుమార్ దీక్షిత్ కృష్ణ గ్రామం నుండి శ్రీ నాగు రావు, బండి యాత్ర, శ్రీ కిషన్ రెడ్డి, తెలంగాణ పోరు యాత్ర ఇంకా ఎన్నెన్నో బిజెపి కార్యక్రమాలు ప్రారంభించడం జరిగినది. కనుక నల్లే నర్సప్ప కూడా ఇక్కడ ప్రథమంగా సన్మానం పొంది సమాజం కొరకు దేశం కొరకు భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కొరకు తన శాయశక్తుల పని చేయాలని పార్టీలో ఇంకా ఎత్తుగా ఎదగాలని, భగవంతుని ప్రార్థించడం ఆయనకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ నారాయణ్భట్, శ్రీ నరసింహ చారి జోషి, శ్రీ ఆనంద్ చారి, శ్రీ గిరి ఆచార్, శ్రీనివాస్, డి,క్ కిష్టప్ప, బి శంకరప్ప, కిరప్ప, సుధామ, అమర్ దీక్షిత్, తదితరులు, పాల్గొన్నారు.

## మండలంలో నేటి నుండి గ్రామ సభలు

**ఉర్కొండ, జనవరి 20, (జనంసాక్షి):** మండలంలోని 16 గ్రామ పంచాయతీలలో నేటి నుండి 24 శుక్రవారం వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు ,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస పై గ్రామసభలు గ్రామ పంచాయితీ ఆవరణలో నిర్వహించి లబ్ధిదారుల పేర్లను తెలియజేస్తామని, ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామ సభలలో అర్హత ఉన్న ఎవరైనా లబ్ధిదారులు ఉంటే దరఖాస్తులు స్వీకరిస్తామని, ఎంపిక నిరంతర ప్రక్రియ అని లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎంపీడీవో కృష్ణయ్య తెలియజేశారు.

## ఈనెల 21 నుంచి గ్రామసభలు



**శివ్వంపేట, జనవరి 20, (జనంసాక్షి):** ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులపై ఈనెల 21 నుంచి 23 వరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి కే. నాగేశ్వర్ గుప్తా సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాలలో గ్రామసభల నిర్వహణకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈనెల 21న రూప్లాతండా, గూడూరు, బొజ్యా తాండ, మాగ్ధమ్పూర్, మల్లు పల్లితండా, తాళ్లపల్లితండా, భీమ్లా తండా, లింగోజిగూడ, చెన్నాపూర్, పిల్లుట్ల, రెడ్యాతండా, గంగాయి పల్లి, ఈనెల 22న గుండ్లపల్లి, కొత్తపేట, తిమ్మాపూర్ లచ్చిరెడ్డి గూడెం, భిక్యాతండా, బిజిలీపూర్, శభాష్ పల్లి, సికింద్లాపూర్, కొంతాన్ పల్లి, పెద్దగొట్టిముక్ల, పాంబండ, టిక్యా దేవమ్మగూడెం, ఉసిరికపల్లి, సీతారాంతండా, ఈనెల 23న దొంతి, రత్నాపూర్, గోమారం, చండి చిన్నగొట్టిముక్ల, ఏదుల్లాపూర్ శివ్వంపేట, అల్లిపూర్, నవాబుపేట, పోతులబోగూడ గ్రామాలలో గ్రామసభలు ఉంటాయని ఆయన చెప్పారు. కాబట్టి ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండి షెడ్యూల్ ప్రకారమే గ్రామసభ నిర్వహించి, ప్రభుత్వ పథకాల ప్రజలకు వివరించి, అవసరమైన దరఖాస్తులు కూడా స్వీకరించాలని ఎంపీడీఓ అధికారులకు ఉద్బోధించారు. ఈ సమావేశంలో ఉప తహసిల్దార్ షఫీయోద్దీన్, ఎంపీఓ తిరుపతి రెడ్డి, ఏపీఓ అనీల్ కుమార్ గత పాటు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బాలిక సాధికారత దిశగా జిల్లాను మొదటి స్థానంలో నిలపాలి

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 20, (జనంసాక్షి):** పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న బేటి బచావో బేటి పడావో పథకం ఉత్సవాల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారిక కేంద్రం మిషన్ శక్తి ఆధ్వర్యంలో సోమవారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమంపై సమన్వయ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి జితేందర్, జిల్లా మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి హైమావతి, అదనపు ఎస్పీ మహేందర్ ఇతర శాఖల అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత శాఖలతో సమన్వయ ఏర్పాటు చేసుకుని ఆడపిల్లల ఎదుగుదలకు సమాజంలో చైతన్యం తీ




సుకురావాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షల చట్టంపై వైద్య సిబ్బంది ఆశా వర్కర్లతో ఆడపిల్లలని స్మృత్తి పెంచడానికి గ్రామాల్లో తరచు ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలకు చట్టపరమైన సంరక్షణ కల్పించి కృషి చేయాలి అన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే జరిమానాతో పాటు జైలు శిక్షణ పై ప్రజలకు వివరిస్తూ బాలిక సాధికారత దిశగా జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. బాలికల మెరుగైన రక్షణలో వారి విద్యను ప్రోత్సహించడంలో లింగ వివక్షతతో కూడిన సెక్స్ ఎంపిక పద్ధతులను నిరోధించడంలో గణనీయమైన కృషి చేసిందని చెప్పారు. బేటి బచావో బేటి పడావో పథకం 10 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఉత్సవాలు నిర్వహించడానికి కార్యచరణ ముమ్మరం చేయాలన్నారు. పాఠశాలల్లోని బాలికలకు ఆత్మస్థైర్యాన్ని కలిగించేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. భేటీ బచావో బేటి పడావో కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాసరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్, సిడిపిఓ లు, సఖి మహిళా సాధికారత బృందాలు పాల్గొన్నారు.

# పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 20, (జనంసాక్షి):** చిన్నపిల్లలు, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ పేర్కొన్నారు. సోమవారం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం బాల సదనం, సఖ, శిశు గృహాలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ తనిఖీ నిర్వహించటం జరిగినది. ఈ తనికిలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తేలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు.మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ



సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించల్లన్నారు.

## వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షులుగా బోయ నాగరాజు

- నాగరాజును సన్మానిస్తున్న జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి



**మానవపాడు, జనవరి 20, (జనంసాక్షి):** రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, వడ్డేపల్లి మండల బిజెపి నూతన అధ్యక్షులు బోయ నాగరాజు సోమవారం అన్నారు. వడ్డేపల్లి మండలం బిజెపి నూతన అధ్యక్షులుగా బోయ నాగరాజు ఎంపికైన సందర్భంగా.. జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సన్మానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని ప్రకటించారు. నాపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చిన జాతీయ ఉపాధ్యక్షురాలు పాలమూరు ఎంపి డీకే అరుణమ్మకు, జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి కి క్రుతజ ్ఞతలు తెలియజేశారు. బలిగెర శివారెడ్డి, కేకే రెడ్డి, సీనియర్ నా యకులు సంజీవరెడ్డి, నరసింహ, ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు జిల్లా కౌన్సిల్ మెంబర్ హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు హరికృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి బి శ్రీను, బూత్ అధ్యక్షులు తెలుగు నరసింహులు, బికే శ్రీను, మద్దిలేటి, మోహన్ పాల్గొన్నారు.

## ఈ నెల 21నుండి 24వరకు గ్రామ సభలు



**నాగల్గిద్ద, జనవరి 20, (జనంసాక్షి):** నాగల్ గిద్ద మండలంలో గ్రామ సభలు ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ మహేశ్వర్ రావు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశ పెట్టిన నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రైతు భారోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల మంజూరు, ఇది వారికే రేషన్ కార్డు ఉండి కుటుంబ సభ్యులను చేర్చుటకు మీ గ్రామంలోని గ్రామ సభలో తెల్లని కాగితం పై రాసి ఇవ్వాలని ఎంపిడిఓ తెలిపారు.

## విద్యుత్ ఆర్టిజన్ కార్మికులను విద్యార్హతులను అనుగుణంగా రెగ్యులర్ పోస్టులోకి కన్వర్ట్ చేయాలి



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 20, (జనంసాక్షి):**విద్యుత్ సంస్థలో 18 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను విద్యార్హతను అనుగుణంగా రెగ్యులర్ పోస్టుల్లోకి కన్వర్ట్ చేయాలని కోరుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలోని విద్యుత్ ఎస్సీ కార్యాలయం ముందు జరుగుతున్న రిలే దీక్షలకు సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి వెంకట్రామరెడ్డి బాల్ రామ్ హాజరై మద్దతుగా మాట్లాడారు.ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ కార్మికులుగా గుర్తిస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆర్టిజన్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు.కావున కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆర్టిజన్ కార్మికులను విద్యార్థిని బట్టి రెగ్యులర్ పోస్టులోకి కన్వర్ట్ చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ ఉద్యమానికి తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు ఈ రోజు జరిగిన రిలే దీక్షలో సురేష్ కుమార్, భీంశప్ప, ఆంజనేయులు దిల్దార్, భగవంతరెడ్డి, పాల్గొన్నారు

## రైతు భరోసా,రేషన్ కార్డు లబ్ధిదారుల దరఖాస్తుల పరిశీలన



**నంగునూరు, జనవరి 20, (జనంసాక్షి):** నంగునూరు మండలం మైసంపల్లి, అప్పలాయి చెరువు గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డుల జారీ పలు స్కీం లకు సంబంధించి సోమవారం రోజు రోజు లిస్ట్ లో ఉన్న అర్హుల జాబితా కుటుంబల ఇంటికి వెళ్లి వివరాలు సేకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మప్ప సూపరిండెంట్ ప్రభాకర్ రావు పలువురు అధికారులు పంచాయతీ సెక్రెటరీ, ఏఈఓ తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి

**గద్వాల నడిగడ్డ, జనవరి 20, (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా మైలారం గ్రామంలో గుట్టధ్వంసం చేయడానికి వ్యతిరేకంగా గ్రామస్తులు చేపట్టిన రిలేనిరహార దీక్షలకు వ్యతిరేకంగా ప్రభుత్వం అమలు చేస్తున్న నిర్బంధం లో భాగంగా దీక్ష ప్రారంభానికి వెళుతున్న ప్రో లక్ష్మణ్ గడ్డంను, ప్రో.హరగోపాల్‌ని వెల్దండ పోలీసులు అరెస్ట్ చేయడాన్ని పౌరహక్కుల సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదనీ జోగులాంబ గద్వాల జిల్లా పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు ఎండి సుభాన్, విరసం రాష్ట్ర నాయకులు పినాకపాణి అన్నారు. సోమవారము జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో వారు మాట్లాడుతూ గుట్టవిధ్వంసం తో మైలారం గ్రామ ప్రజల జీవించేహక్కు ప్రమోదంలో పడుతుందని, శాస్త్రవేత్తలు చెబుతున్న కానీ ప్రభుత్వం పెడచెవిన పెడుతున్నదనీ, మైనింగ్‌కి సంభందించి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా మైనింగ్



చేయడానికి వీలు లేదు అని చట్టాలు చెబుతున్నప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంఎల్ఏ వంశీకృష్ణలు కలిసి అక్రమానికి పాల్పడుతున్నారనీ, నిరాహారదీక్ష చేయాలని అనుకున్న గ్రామస్తులను, హరగోపాల్, లక్ష్మణ్ గడ్డంలను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం, వెంటనే అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని పౌరహక్కుల సంఘం డిమాండ్ చేస్తున్నదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి సుభాన్, విరసం రాష్ట్ర నాయకులు పినాకపాణితోపాటు, పాలమూరు అధ్యయన వేదిక గద్వాల జిల్లా కన్వీనర్ ఇక్బాల్ బాషా, ధరణి హనుమంతు, తెలంగాణ ప్రజాఫంట్ రాష్ట్ర కన్వీనర్ సంకర ప్రభాకర్, బహుజన రాజ్యసమితి నాయకులు వినోద్ కుమార్, రైతు సంఘం నాయకులు కృష్ణయ్య, మైనారిటీ రిజర్వేషన్ పోరాట కమిటీ నాయకులు రహమతుల్లా, టిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకట్రాములు, కురువ మల్లయ్య, ఎల్కూరు రంగన్న, సామాజిక కార్యకర్త అతిక్ రహమాన్, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఆశన్న, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అబ్దుల్ బాబు, చైతన్య మహిళా సంఘం నాయకురాలు రేవతి తదితరులు పాల్గొన్నారు.

# రికవరీ చేసిన 38 మొబైల్ ఫోన్లు బాధితులకు అందజేసిన జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు

**గద్వాల నడిగడ్డ, జనవరి 20, (జనంసాక్షి):** ప్రజలు తమ మొబైల్ దొంగలించబడిన, మిస్సింగ్ అయిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కానీ సీఈఐఆర్ వెబ్ పోర్టల్‌లో కానీ ఫిర్యాదు చేస్తే పోలీస్ లు సాంకేతికతను ఉపయోగించి వాటిని చేదించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు తెలిపారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని గ్రెవెన్స్ హల్ నందు జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న 38 మంది బాధితుల మొబైల్ ఫోన్లను ఆయా స్టేషన్‌లలో సిఇఐఆర్ పోర్టల్ విధులు నిర్వహించే సిబ్బంది సోమవారం జిల్లా ఎస్పీ చేతుల మీదుగా బాధితులకు అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ దొంగలించబడిన, మిస్సింగ్ అయిన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అలాగే జాగ్రత్తగా ఉంచుకోవడంలో నిర్లక్ష్యము చేయకూడని వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా సిఇఐఆర్ పోర్టల్‌లో పిర్యాదు చెయ్యాలని అన్నారు. మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని నేరస్తులు దొంగలించిన మొబైల్ ఫోన్లను దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉంటూ వెంటనే సిఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని



తెలిపారు. మొత్తం 38 ఫోన్‌లను నూతన టెక్నాలజీ ఐటి కోర్ నుండి ట్రేస్ చేసి పట్టుకోవడం జరిగిందనీ, అందుకు కృషి చేసిన ఐటి కోర్ ఎస్సై రజిత, అన్ని పోలీస్ స్టేషన్‌లలో సిఇఐఆర్ పోర్టల్ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అధికారులను ఎస్పీ అభినందించారు. ఈ సందర్బంగా మొబైల్స్ అందుకున్న బాధితులు జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పి వై.మొగిలయ్య, గద్వాల,ఆలంపూర్, శాంతి నగర్ సిఐలు టి.శ్రీను, రవి బాబు, ఐటీ సెల్ ఇంచార్జి ఎస్సై రజిత పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగులను ఆదుకోవాలి



**హుస్నాబాద్, జనవరి 20, (జనంసాక్షి):** ప్రభుత్వ ఉద్యోగులకు వలె టీజీ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు తెల్ల రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, వృద్ధాప్య పింఛన్లు, ఇందిరమ్మ ఇల్లులు ఇచ్చి ఆదుకోవాలని కోరుతూ సోమవారం హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ టి, మల్లికార్జున్ కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సంక్షేమ పథకాలు అందించి తమను ఆదుకోవాలని విశ్రాంత ఉద్యోగులు కోరారు. కార్యక్రమంలో హుస్నాబాద్ విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగుల గౌరవ అధ్యక్షులు బత్తిని సాయిలు, కార్యదర్శి ఎండి అఫ్జల్, కోశాధికారి బి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ




**చేర్యాల, జనవరి 20, (జనంసాక్షి):** చేర్యాల మండలంలోని పోద్దిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రంగు రాజమల్లు గౌడ్ తన తండ్రి రంగు నరసయ్య గౌడ్ జ్ఞాపకార్థంగా పోతిరెడ్డి పల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాంశాలలో చదువుతున్న విద్యార్థులకు సోమవారం పాఠశాలలో ప్లేట్లు బహుకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కిషన్, ఐలిరెడ్డి, ఆంజనేయులు, కర్రోల్ల విజయ్ కుమార్‌లు కలిసి ప్లేట్లు వితరణ చేసిన ఉపాధ్యాయుడు రాజమల్లును శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు గ్రామ సభలో గుర్తిస్తాం

- ప్రజాపాలనలో రేషన్ కార్డుల కోసం ఇచ్చిన దరఖాస్తులను విచారిస్తాం
- కొత్త కోడళ్ళు, పిల్లలను కూడా రేషన్ కార్డులలో చేర్చటం కోసం విచారణ



**తూప్రాన్, జనవరి 20, (జనంసాక్షి):** తూప్రాన్ మండలంలోని తాతబా పనపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నూతన రేషన్ కార్డుల విచారణను ఇంటింటికి తిరుగుతూ తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ను నిజమైన అర్హులకు అందించాలనే ఉద్దేశంతో గ్రామస్థాయిలో రేషన్ కార్డుల ఫీల్డ్ వెరిఫికేషన్ సర్వేను చేపట్టామని తెలిపారు. ఆర్థిక సామాజిక సర్వే లో రేషన్ కార్డులు లేవని చెప్పిన వారికి రేషన్ కార్డుల జారీ కోసం విచారణ పూర్తి అయిందని, అలాగే కొత్త కోడలు, పిల్లలను తమ కార్డు లో చేర్చమని గతంలోలో మీ సేవలో దరఖాస్తు చేసుకున్న 7700 దరఖాస్తులను కూడా తమ డివిజన్ పరిధిలో విచారణ చేస్తున్నా మని, అంతే కాకుండా గతంలో ప్రజా పాలన దరఖాస్తులతో పాటు రేషన్ కార్డు కావాలని ఇచ్చిన దరఖాస్తులను కూడా విచారణ చేస్తామని అలాం టివి తూప్రాన్ డివిజన్ పరిధిలో 5786 దరఖాస్తు లు ఉన్నాయని, అలాగే కుటుంబ సర్వేలో కానీ,ప్రజా పాలనలో గాని ఎలాంటి దరఖాస్తు చేయని వారు రేపటి నుంచి జరిగే గ్రామ/వార్డ్ సభలలో కొత్తగా దరఖాస్తు చేసుకో వచ్చని, వాటిని కూడా విచారించి అర్హులకు రేషన్ కార్డు ల జారీ ఉంటుం దని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ శ్రీమతి జ్యోతి కృష్ణ, కమీషనర్ గణేష్ రెడ్డి, వార్డ్ సభ్యుడు పల్లెర్ల రవీందర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ భగవాన్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలి



**తూప్రాన్, జనవరి 20, (జనంసాక్షి):** తూప్రాన్ మున్సిపల్ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకులు జిన్నా భగవాన్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని దేవుని కోరుకుంటున్నాను రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకురాలు ఆంక్షరెడ్డి తెలిపారు పవన్ రెడ్డి జన్మదిన సందర్భంగా చైతన్ కట్ చేసి తినిపించారు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మామిళ్ళ జ్యోతి కృష్ణ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాసు రవీందర్ రెడ్డి నాయకులు నేత మహేందర్ రెడ్డి పల్లెర్ల రవీందర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చాముండేశ్వరి మాత వారోత్సవాలో అడిషనల్ ఎస్పీ మహేందర్



**చిలప్ చేడ్, జనవరి 20, (జనంసాక్షి):** మండలంలోని మంజీర నది తీరాన వెలిసినటువంటి శ్రీ చాముండేశ్వరి మాత 42వ వారోత్సవాల్లో భాగంగా సోమవారం నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్ అమ్మవారిని దర్శించుకున్నారు. అడిషనల్ ఎస్పీ మహేందర్‌కి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి కుంకుమార్చన ప్రత్యేక దర్శనం కల్పించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం వారు భక్తులకు ఎలాంటి అసంఘటణీయ చర్యలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని స్థానిక ఎస్సై నర్సింలుకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నర్సింలు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటా



**తూప్రాన్, జనవరి 20, (జనంసాక్షి):** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి ముందు ఉంటానని పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి తెలిపారు దంతాన్ పల్లి గ్రామానికి చెందిన పెద్దబోయిన చిన్న బాలయ్య గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు ఉదయం మరణించిన విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న పిఎస్‌సి హెచ్ చైర్మన్ ప్రజా సేవకుడు శివంపేట్ మండల్ పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి అక్షరాల 5,000 రూపాయల ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గొల్ల మధు, గజేంద్రుల నర్సింలు, గొల్ల నాగేందర్, గడ్డం నరేష్, గొల్ల యాదగిరి, గొల్ల రాములు, గొల్ల దుర్గయ్య, గొల్ల బాగులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ ప్రవేట్ డ్రైవర్ అజాగ్రత్త వల్ల మహిళా మృతి



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 20, (జనంసాక్షి):** దామరగిద్ద మండలం ఒత్తు గుండ్ల గ్రామానికి చెందిన మణెమ్మ తన చెల్లెలి కొడుకుని సోమవారం నాడు సింగారం చౌరస్తాలో గురుకుల పాఠశాలలో వదిలి సింగారం చౌరస్తాలో టిఫిన్ చేసి తన సొంత ఊరు ఒత్తు గుండ్ల గ్రామానికి తిరుగు ప్రయాణంలో చౌరస్తాలో బస్సు ఎక్కి ఎందుకు వెళ్లే క్రమంలో ఆర్టీసీ ప్రైవేటు డ్రైవర్ ఆజాగ్రత్త వల్ల బస్సు ముందు భాగం టైర్ కిందపడి మణెమ్మ అక్కడికక్కడే మృతి చెందిందని అక్కడ స్థానికులు అంటున్నారు. ఈ మృతికి కారణమైన ఆర్టీసీ ప్రైవేటు బస్ డ్రైవర్ అజాగ్రత్త వల్ల మృతి చెందడంతో బస్ డిపో ముందు కుటుంబీకులు మాకు న్యాయం చేయాలంటూ ధర్నా నిర్వహించారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా స్థానిక నాయకులు చూడాలి

**కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్**



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 20 (జనం సాక్షి ):** ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం అర్హులందరికీ అందేలా చూడాలని స్థానిక కాంగ్రెస్ నాయకులకు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 26 వ తారీకు నుంచి లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుంది కాబట్టి, ముఖ్య నాయకులు అందరూ కూడా మీ మీ గ్రామాలలో జరిగే గ్రామసభల్లో పాల్గొని అధికారులతో చర్చించి నిజమైన అర్హుడు మిస్ కాకుండా చూడాల్సిన బాధ్యత మనమీదే ఉందన్నారు. అధికారులతో సమన్వయం చేసుకుని తప్పిపోయిన వారి పేర్లు కూడా చేర్పించి వారికి చేదోడు వాదోడుగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరుతున్నాను. అలాగే అనర్హులు జాబితాలో ఉన్నట్లయితే గ్రామ సభలో అందరి ముందు చర్చించి వారి స్థానంలో అర్హులను చేర్పించి నిజమైన అర్హులను గుర్తించడంలో అధికారులకు సూచన చేయవలసిందిగా మనవి.. గత పది ఏళ్ల పాలనలో ఏ ఒక్క గ్రామంలో, ఏ ఊర్లో కూడా ఒక కొత్త రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు అప్పటి ప్రభుత్వం. కావున ఇప్పుడు మన ప్రజాపాలనను అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రేషన్ కార్డు లేని కుటుంబం ఉండద్దనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు మీ మీ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నట్లు తెలిపారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసేలా చూడండి



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 20,( జనం సాక్షి):** అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి సూచించారు.

రేపటి నుండి గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. మీరూ మన వాళ్ళతో కలసి గ్రామసభలల్లో పాల్గోని అర్హత ఉన్నవాలందరికి ప్రభుత్వ పథకాలు - ఇండ్లు, రేషన్ కార్డు, రైతు-భరొసా, ఇందిరమ్మ ఆత్మీయ భరొసా ఇప్పించాలని కోరారు.

# హద్నూర్‌లో ఉజ్జీవ జాతర ఏర్పాట్లపై సమీక్ష

**న్యాల్ కల్, జనవరి 20, (జనం సాక్షి) :** న్యాల్ కల్ మండలం, హద్నూర్ గ్రామం, ఈస్టర్ గుట్ట ఆవరణలో 25వ క్రైస్తవ ఉజ్జీవ కూటముల జాతర ఉత్సవాల నిర్వహణకై సోమవారం ముఖ్య అతిథులు, ఉత్సవ నిర్వాహకులు, సంఘ ప్రతినిధులు, యువకులు, తదితరులు సమావేషమయ్యారు. ఫిబ్రవరి 21, 22, 23న మూడు రోజుల పాటు జరగనున్న జాతర ఏర్పాట్లపై ఉత్సవ నిర్వాహకులు నర్సింలు, స్వామిదాస్ అధ్యక్షతన సమావేశమై చర్చించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన హైదరాబాద్ కు చెందిన దేవదానం, దేవదర్శనం, సామెల్, సుదర్శన్ లతో పాటు పలువురు ప్రముఖులు సమావేశమై చర్చించారు. ప్రతి ఏటా మాదిరిగా ఈ ఏడాది పాతిక ఉజ్జివ కూటముల జాతర వేడుకలను ఘనంగా జరుపుకోవాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లన్నిటిని సమకూర్చేందుకు సమీక్షించారు. కార్యక్రమంలో జిల్లా అధికారి సుకుమార్, సర్క్యూట్ ఇన్చార్జి ఆర్. రాజారావు పాస్టర్, విజయ్ కుమార్, అశోక్, నర్సింలు, దేవప్ప, ప్రణీత్, శేఖర్, సంఘ ప్రతినిధులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# భవిత సెంటర్ ను తనిఖీ చేసిన న్యాయశాఖ అధికారులు



**మెదక్ జిల్లా బ్యూరో జనవరి 20 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు పి .లక్ష్మీ శారద , ఛైర్పర్సన్ కమ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, మెదక్ సూచనల మేరకు సిహెచ్ .జితేందర్ , సెక్రటరీ కమ్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, మెదక్ "Legal Services to Persons with Mental Illness and Persons with Intellectual Disabilities called Manonyay(LSUM) లో భాగంగా మెదక్ లోని స్టేడియం దగ్గరలోని భవిత సెంటర్ ని తనిఖీ చేశారు. భవిత సెంటర్ లో ఉన్న పిల్లల చదువు, ఆరోగ్యం మరియు వసతుల గురించి తెలుసుకున్నారు మరియు అందులో ఉన్న ఫిజియో థెరపి సెంటర్ ను సందర్శించి సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, మెదక్ రామశర్మ బీ ప్యానెల్ లాయర్స్ కరుణాకర్, దుర్గారెడ్డి బీ సతీష్ , సీఎంవో, డీఈవో ఆఫీస్ మెదక్‌బీ శ్రీనివాస్ , ఐ ఈ ఆర్ సి (భవిత సెంటర్) కోఆర్డినేటర్, మెదక్‌బీ ఫిజియో థెరపీ డాక్టర్ స్వప్న, పారా లీగల్ వాలంటీర్లు, డి ఎల్ ఎస్ ఏ మెదక్, ఐ ఈ ఆర్ సి (భవిత సెంటర్) విద్యార్థిని విద్యార్థులు , సిబ్బంది మరియు తదితరులు పాల్గోన్నారు.



# ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి భూమి పూజ

**హుస్నాబాద్, జనవరి 20(జనంసాక్షి)**హుస్నాబాద్ మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ కు సోమవారం ముగ్గు పోసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. పేదవారి సొంతింటి కల సహకారం చేసే విధంగా ప్రజా పరిపాలన లో భాగంగా హుస్నాబాద్ మండల కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగినదని కాంగ్రెస్ శ్రేణులు అన్నారు. ఇందిరమ్మ ఇల్లు బేస్మెంట్ లెవల్ కు లక్ష రూపాయలు, స్లాబ్ లెవల్ కు రెండు లక్షలు,స్లాప్ పోసిన తర్వాత లక్ష రూపాయలు ప్లాస్టరింగ్ చేసి ఇంటి నిర్మాణం తర్వాత లక్ష రూపాయలు మొత్తం ఐదు లక్షల రూపాయలు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి ప్రభుత్వం అందించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఎ.వెంకట్ రెడ్డి, ఏడి వెటర్నరీ మండల అధికారి వేణుగోపాల్ రెడ్డి, ఇందిరమ్మ ఇండ్ల డి ఈ శంకరయ్య, మండల పంచాయతీ అధికారి డివిజనల్ పంచాయతీ అధికారి మండల సంబంధిత అధికారులు హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హుస్నాబాద్ వ్యవసాయం మార్కెట్ వైస్ చైర్మన్ బంక చందు,హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిలర్స్ వల్లపు రాజు, పున్నసది లావణ్య, కుచనపల్లి మాజీ సర్పంచ్ మడప జయపాల్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ పోతుగంటి బాలయ్య, కొత్తకొండ టెంపుల్ డైరెక్టర్ పోలు సంపత్, వెన్న రాజు, బూరుగు కృష్ణ స్వామి, సంఘ కుమార్, సంఘ శ్రీధర్, పంపర సంపత్, కమలహాసన్, జవహర్లాల్, మార్కా అనిల్ గౌడ్, పచ్చిమట్ల రాధ, జల్ల రమేష్, గడిపి బాలు, తదితరులు పాల్గొన్నారు.

# కుర్మ సంఘం భవనం నిర్మాణానికి 10లక్షలు మంజూరు

**మంత్రి కొండ సురేఖకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు**



**చేర్యాల, జనవరి 20 (జనంసాక్షి) :** చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామ కురుమ సంఘం భవనం నిర్మాణానికి 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారి డీఎంఎఫ్ టీ చైర్‌పర్సన్ నిధుల కింద మంజూరు చేశారు. ప్రతిపాదనలు పంపి వెంటనే పనులు చేపట్టాలని పంచాయతీరాజ్ ఇంజనీర్, గజ్వేల్ కు మార్గదర్శకాల ప్రకారం పైన పేర్కొన్న పనులను నిర్వహించడానికి ఆదేశించారు. మంత్రికి గ్రామ కురుమ సంఘం నాయకులు, యువ నాయకుడు సందబోయిన వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలకు వారధి జనంసాక్షి

**ుతాసిల్దార్ అబ్దుల్ మన్నన్, ఎంపీడీవో దామోదర్**



**చిన్నశంకరంపే జనవరి 20: జనం సాక్షి :** ప్రజలకు ఎప్పటికప్పుడు వార్తలు అందించడంలో జనం సాక్షి పత్రిక వారధిగా పనిచేస్తూ ప్రత్యేకతను సంతరించుకుంటుందని, నిజాలను నిర్భయంగా రాయడంలో తనదైన శైలిని ప్రదర్శిస్తూ ప్రతిరోజు వచ్చే ఎడిషన్ కొత్తకోనాన్ని ఇస్తుందని తాసిల్దార్ అబ్దుల్ మన్నన్, ఎంపీడీవో దామోదర్ అన్నారు. సోమవారం చిన్నశంకరంపేట జనం సాక్షి విలేఖరి తన పత్రిక క్యాలెండర్లను తాసిల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా పత్రిక రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకోవడం ముదావహం అన్నారు. నిత్యం నూతనంగా వెలుగొద్దుతూ సృజనాత్మకతను కలిగి ఉన్న పత్రిక జనం సాక్షి అన్నారు. అయితే ప్రజల సమస్యలపై గాని నిజాలను వెలికితీయడంలో గాని ముందు ఉంటూ అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొంది ఇతర పత్రికలతో పోటీ పడుతున్న పత్రిక జనం సాక్షి అన్నారు. ఈ కార్యక్రమంలో జనం సాక్షి విలేఖరి గిరుకల యాదగిరి, తాసిల్దార్ అబ్దుల్ మన్నన్, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ , రాజు, ఎంపీడీవో దామోదర్, తదితరులు ఉన్నారు

# సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

**ప్రజావాణికి 56 దరఖాస్తులు : కలెక్టర్ క్రాంతి వల్లూరు**



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 20 (జనం సాక్షి ) :** ప్రజావాణిలో బాధితులు సమర్పించిన సమస్యలు పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమని కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు.సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 56 మంది తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి పెట్టి, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.



## 'జనం సాక్షి' క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై, తహసిల్దార్



**కంగ్టి జనవరి 20 (జనం సాక్షి)** మండల కేంద్రమైన సోమవారం కంగ్టి తాహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో అబ్దుల్ నజీమ్ ఖాన్ అలాగే పోలీస్ స్టేషన్లో ఎస్సై విజయ్ కుమార్ జనం సాక్షి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. కంగ్టిలోని ప్రభుత్వ కార్యాలయంలో తహశీల్దార్ అబ్దుల్ నజిమ్ ఖాన్ ఎస్సై విజయ్ కుమార్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలు ప్రభుత్వానికి చీర వేసి పరిష్కరించే దిశగా వార్తాపత్రికలు కథనాలు రాయాలని సూచించారు. అనంతరం తహసిల్దార్, ఎస్సై లకు శాలువాతో సత్కరించారు. జనం సాక్షి కంగ్టి రిపోర్టర్ గణపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శంకర్ ,బాబు, ఎన్.ప్రకాశ్,వగ్గే శిశిర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాములపల్లిలో కాంగ్రెస్ నాయకుల పరామర్శ




**కోహెడ జనవరి 20:( జనంసాక్షి ):** మండలంలోని శ్రీరాములపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలు శ్రీనివాస్ తండ్రి పోలు శంకరయ్య ఆదివారం మృతి చెందిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం శంకరయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ పరామర్శలో కోహెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వింజపల్లి మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్,మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూలం శ్రీనివాస్ గౌడ్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముంజ శివ సాయి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్యాల రవీందర్ తదితరులున్నారు.

## ప్రజావాణిలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 20 (జనం సాక్షి ):** ప్రజావాణి లో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధికారులు కృషిచేసి అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 102 దరఖాస్తులు రాగా వాటిలో ధరణి-38 , ఇందిరమ్మ ఇండ్లు-11, రుణమాఫీ-03 రేషన్ కార్డుల కొరకు-10, ఇతర సమస్యలు -40 సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు సంబంధిత ఇతర శాఖల అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు ఎండార్స్ చేసి సిఫారసు చేశారు. ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# నేడు రైతు భరోసాపై ఆకునూరులో గ్రామ సభ



**చేర్యాల, జనవరి 20 (జనంసాక్షి) :** కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాలపై మంగళవారం ఆకునూర్ గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద మధ్యాహ్నం 2గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీప్ తెలిపారు. ఈసభకు గ్రామ ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి ఉద్యోగులు, అన్ని కుల సంఘాల పెద్దలు, యూత్ సభ్యులు, ప్రతీ ఒక్కరు సకాలంలో హాజరు కావాలని కోరారు.

# అక్షర సేద్యం ఆధ్వర్యంలో సంక్రాంతి కథల పోటీలు బహుమతుల ప్రధానం



**కోహెడ జనవరి 20:( జనంసాక్షి ):-** అక్షర సేద్యం ఫౌండేషన్ సిద్దిపేట వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము జిల్లాస్థాయిలో ఒక పాఠశాలను ఎంపిక చేసుకొని కథలు పోటీలను నిర్వహిస్తారు. అలాగే ఈ సంవత్సరము శనిగరం గ్రామములోని ఉన్నత పాఠశాలను ఎంపిక చేసుకొని 128 మంది విద్యార్థులకు 128 వేరు వేరు కథలను ఇచ్చి పరీక్షను జనవరి 7 వ తేదిన పాఠశాలలో నిర్వహించారు.కాగా సోమవారం పాఠశాలలో 128 మంది విద్యార్థులలో అత్యుత్తమ కథలు రాసి మొదటి స్థానంలో నిలిచిన పదిమంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 101 రూపాయల చొప్పున నగదు బహుమతిని, తర్వాతి స్థానంలో నిలిచిన ఐదుగురికి కన్సోలేషన్ బహుమతిని అలాగే మరో 128 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారని, ఫౌండేషన్ వారిచే పాఠశాల లైబ్రరీకి 50 కథల పుస్తకాలను పాఠశాల కు అందజేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.సరళ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సెక్టోరియల్ అధికారి బేతి భాస్కర్ మాట్లాడుతూ అక్షర సేద్యం ఫౌండేషన్ వారు నిర్వహించిన సంక్రాంతి కథల పోటీల ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత, తెలుగు భాష పట్ల ఆసక్తి, భాషా సామర్థ్యాలు అభివృద్ధి చెంది, విద్యార్థులు చదువులో రాణించడం జరుగుతుందని తెలిపి, ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మండల విద్యాధికారి రాళ్లబండి పద్మయ్య మాట్లాడుతూ సంక్రాంతి కథల పోటీలు చాలా చక్కగా విద్యార్థులు రాయడానికి ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందానికి, మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్షర సేద్యం ఫౌండేషన్ అధ్యక్షులు బైతి దుర్గయ్య మాట్లాడుతూ సంక్రాంతి కథల పోటీలు, విద్యార్థులకు నిర్వహించడంలో మాకు సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.సరళ కు అలాగే తెలుగు భాష ఉపాధ్యాయులు రచ్చ జగన్ కు అలాగే ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అక్షర సేద్యం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజు, కోశాధికారి గుజ్జ అశోక్ కుమార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, సిఆర్పిలు, విద్యార్థిని, విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

### గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ

### గ్రామ/వార్డు సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 20( జనం సాక్షి ):** రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి, లతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆర్డీవోలు,, జిల్లా, మండల స్థాయి ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్ లతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన క్షేత్రస్థాయి సర్వే పరిశీలన ప్రక్రియ, గ్రామ/వార్డు సభల నిర్వహణపై (టెలీ కాన్ఫరెన్స్) ద్వారా సమీక్షించి, సంబంధిత అధికారులకు సూచనలు చేసి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేయడం కోసం నిర్వహిస్తోన్న క్షేత్రస్థాయి సర్వే పరిశీలనలో అలసత్వం వహించకుండా వేగవంతం చేసి, ఎట్టి పరిస్థితుల్లోనూ రేపటి లోగా పూర్తిచేయాలని ఆదేశించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్లు నిరంతర ప్రక్రియ అని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే విషయాన్ని విస్తృతంగా ప్రచారాన్ని గావించి ప్రజల్లోకి తీసుకెళ్ళాలని తెలిపారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకొని, పరిశీలించడం జరుగుతుందని వివరించారు.అదే విధంగా గ్రామ సభలు/వార్డు సభల ద్వారా, ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా, మీ-సేవా కేంద్రాల ద్వారా, ఎంపిడిఓ కార్యాలయంలో కూడా కొత్త రేషన్ కార్డులకు (లేదా) కొత్త సభ్యుల చేర్పుల కొరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని వెల్లడించారు. రైతు భరోసా పథకం కింద సాగుకు యోగ్యం కాని భూములకు పంట పెట్టుబడి సాయాన్ని నిలువరించేలా స్థిరాస్తి వెంచర్లుగా మారిన భూములు, కొండలు, గుట్టలు, రాళ్లు, రప్పలు ఉన్న భూములు, వేడుకల మందిరాలు, కోళ్ళ ఫారాలు, పరిశ్రమలు, గనులు, ఇటుక బట్టీ భూములను ప్రత్యేక శ్రద్ధతో ఆచితూచి గుర్తించాలని, ఈ గుర్తింపు సర్వే తీరులో ఎంతమాత్రం అజాగ్రత్త ప్రదర్శించకుండా సమర్థవంతంగా పనిచేయాలని, ఒకవేళ అలా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా కనీసం ఇరవై రోజుల పాటు కూలి పని చేసిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తిస్తుందని, ప్రతి కుటుంబంలో మహిళల బ్యాంకు ఖాతాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని బదిలీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ/వార్డు సభల నిర్వహణకు బ్యానర్ లను సక్రమంగా ఏర్పాటు చేయాలని, అందుకు అనుగుణంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలకు కనీస మౌలిక వసతులను కల్పించాలని, గ్రామ సభలకు హాజరయ్యే అధికారుల, ప్రజల సంతకాలను తీసుకోవాలని, లబ్ధిదారుల ముసాయిదా జాబితాను పారదర్శకంగా రూపొందించాలని, అందుకు తగ్గట్లుగా ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, ముందస్తుగా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

**కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బలరాం**



**అల్లాదుర్గం జనవరి 20 (జనంసాక్షి)**

మారుతున్న జీవన విధానంలో క్రీడలు చాలా అవసరమని క్రీడలతో శరీరం దృఢంగా మారడంతో పాటు క్రీడలు మానసిక ఉల్లాసం పెంపొందించి ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడతాయని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బసన్న గారి బలరాం, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బసన్న గారి బాల కిషన్ లు అన్నారు. సంక్రాంతి పురస్కరించుకొని, అల్లాదు ర్గంలో గత వారం రోజులుగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో 22 జట్లు పాల్గొనగా అల్లాదుర్గం క్రికెట్ జట్టు, విన్నర్ కాగా జోగుపేట టీం రన్నర్ ఆఫ్ గా నిలిచింది. మొదటి బహుమతి పదిహేను వేల తోపాటు ట్రోఫీని అల్లాదుర్గం జట్టుకు, బలరాం అందించారు. సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. తనకు నచ్చిన ఆటలో అంకిత భావంతో కృషి చేస్తే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజమని స్పోర్ట్స్ స్పిరిట్ గా తీసుకొని స్నేహభావాన్ని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పాత పంటలతో ఎంతో మేలు



**ఝరాసంగం, జనవరి 20 (జనం సాక్షి)**

పాత పంటలైన సజ్జలు, రాగులు, సామలు, తైదలు వం టి చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే ఎంతో ప్రయోజనమని పోట్పల్లి మాజీ సర్పంచ్ సిదన్న పాటిల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని పోట్పల్లి గ్రామంలో డిడిఎస్ ఆధ్వర్యం లో ఎడ్ల బండ్లపై పాత పంటల ఊరేగింపును చేపట్టారు. మొదట గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు పాత పంటల వల్ల కలిగే ప్రయోజనాల గురించి డిడిఎస్ మహిళ సంఘాల సభ్యులు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పంటల్లో ఎన్నో పోషకాలు దాగి ఉన్నాయన్నారు. ప్రస్తుతం పట్టణాలలో చాల మంది ప్రజలు పాత పంటల ఆహారం వైపే ఆసక్తి చూపుతున్నారన్నారు. వీటిని రోజు ఆహారంగా తీసుకుంటే రోగాలు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె ఉద్యాన వన శాస్త్రవేత్త శైలజ, డిడిఎస్ మహిళ సంఘాల సభ్యులు నర్సమ్మ, చుక్కమ్మ, విజయలక్ష్మీ, చిన్న నర్సమ్మ, గ్రామస్తులు మొగులమ్మ, సంపత్ కుమార్, నర్సింలు, ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



**మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్**

**అల్లాదుర్గం జనవరి 20 జనం సాక్షి**

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల్ని తుంగలో తొక్కి రైతులను దగా చేసిన పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం అని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆరోపించారు. రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం అల్లాదుర్గంలో నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను రైతులను వంచిందని, 6 గ్యారంటీలు ప్రకటించిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ల మాటలు నీటి మూటలని తేలిపోయాయని విమర్శించారు . బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ షరతులు లేకుండా రైతులకు 10,000 ఇస్తే అధికారంలోకి వస్తే పదిహేను వేలు ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు రైతులకు రైతు భరోసా ఇవ్వక దగా చేసిందని దుయ్యబట్టారు. రుణమాఫీ చేసామని కాంగ్రెస్ పార్టీ చెబుతున్న ఏ గ్రామంలో కూడా పూర్తిగా రైతులకు రుణమాఫీ చేయలేదని అన్నారు. ప్రతి మహిళలకు 2500, వృద్ధులకు 4000 పెన్షన్, కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఎక్కడికెళ్లాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చాలని రైతులకు వెంటనే రైతు భరోసా 15000 ఖాతాలో వేయాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, సాయి కుమార్, డిబి నాగభూషణం,అల్లాదుర్గం, టేక్మాల్, వట్టిపల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పల్లెగడ్డ నరసింహులు, భక్తుల వీరప్ప, వీరారెడ్డి, మాజీ సర్పంచ్ల పురం అధ్యక్షులు అంజి యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, మాజీ సర్పంచులు బేతయ్య, సుభాష్, లక్ష్మయ్య, నాయకులు ప్రకాష్, కృష్ణ గౌడ్, నవీన్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రామ గౌడ్, సాయి కుమార్, మోహన్ రాథోడ్, పవన్, చాపల వెంకటేశం, లతీఫ్ తదితరులున్నారు.

# మార్కెట్ కమిటీ ఆదాయం పెంచేందుకు కృషి

**మార్కెట్ కమిటీ ద్వారా రూ. 3 లక్షల 30 వేల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు**

**246 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశాం**

**పాలకవర్గ సమావేశంలో చైర్మన్ సుధాకర్ రెడ్డి**



**రాయికోడు, జనవరి 20 (జనం సాక్షి) :** రాయికోడ్ మార్కెట్ కమిటీ ద్వారా ఇంతవరకు ఐదు జల్లింగ్ మిల్లుల వద్ద రైతుల నుండి 3 లక్షల 30 వేల క్వింటాళ్ల పత్తిని జిన్నింగ్ చేశామని మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూరి సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం రాయికోడు మార్కెట్ కమిటీ కార్యాలయంలో పాలక వర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి కార్యదర్శి రవికుమార్, వైస్ చైర్మన్ వినయ్ కుమార్ పలువురు సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కంటే ఈసారి రైతుల వద్ద సిసిఐ ద్వారా ఎక్కువ మొత్తంలో పత్తిని కొనుగోలు చేశామన్నారు. మార్కెట్ కమిటీకి సీసీఐ ద్వారా రెండు కోట్ల 46 లక్షల రూపాయలు రావాల్సి ఉందన్నారు. ఈ సంవత్సరం మార్కెట్ కమిటీ ద్వారా మూడు కోట్ల 86 లక్షల రూపాయల ఆదాయం టార్గెట్ ఉండగా ఇంతవరకు కోటి 52 లక్షల రూపాయల నిధులను సమ కూర్చామని కార్యదర్శి రవికుమార్ సభకు తెలిపారు. సమావేశంలో గత సమావేశ తీర్మానంపై చర్చించారు. అల్లాపూర్ చౌరస్తాలోని సర్వేనెంబర్ 40లో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో 5వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు చైర్మన్ తెలిపారు. 12 మార్కెట్ కమిటీ దుకాణాలకు గాను ఎవరు కూడా టెండర్ కు ముందుకు రాలేదని కార్యదర్శి తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు జీ విట్టల్, ఆర్ కృష్ణ, బక్కప, అనసూయ, మైపాల్, చంద్రమ్మ, గోరిమియా, పని రాజ్, కయుమ్ ,అమరేశ్వర్ పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ..ఘనంగా సన్మానం



**పాపన్నపేట,జనవరి 20(జనంసాక్షి):** ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో అబాకస్ పరీక్షలో ఉత్తమ ప్రతిభను కనబరిచి శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు మూడు కేటగిరీలలో జిల్లాలో ఉత్తమ అవార్డు సాధించారు.విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి పాఠశాల యజమాన్యం ఘనంగా సన్మానించారు.సోమవారం పాపన్నపేట పాఠశాలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందించి మెమోంట్ ను అందజేశారు.విద్యార్థుల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయురాలు స్రవంతి,ఇందిరా,అనురాధ,దుర్గా,శ్వేత,ప్రియాంక లను శాలువతో ఘనంగా సన్మానించారు.కాగా వారినీ విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.ఈసందర్భంగా ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా,కరస్పాండెంట్ నిటలాక్షప్ప ,సుమన్ పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన




**పాపన్నపేట, జనవరి20 (జనంసాక్షి):** ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు పాపన్నపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు పై దాడి చేసిన దుండగులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని ఉపాధ్యాయులు కోరారు.ఈసందర్భంగా పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్,పిఆర్టియు నాయకులు ప్రవీణ్,నింగప్ప,ఉపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి,రియాజ్,మంగ నర్సింలు,మోహన్ రావు,చంద్రమోహన్,రమేష్,రవికాంత్,శ్రీహరి,శ్రవణ్ కుమార్,విశ్వనాథ్,పద్మ,మునావత్ రజిత,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంకు పాదయాత్రగా తరలివెళ్లిన భక్తులు



**ఝరాసంగం, జనవరి 20 (జనం సాక్షి):** కర్నూల్ జిల్లాలో గల శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు సోమవారం మండల కేంద్రమైన ఝరాసంగం నుంచి గ్రామస్తులు పాదయాత్రగా తరలివెళ్లారు. మొదట శ్రీకేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాద యాత్రగా వెళ్ళే భక్తులు ధనసిరి ఆశ్రమ పీఠాధిపతి విశ్వేశ్వర శివచారే స్వామిజీ ఆశీస్సులు తీసుకొని బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమంతు రావు పాటిల్, మాజీ సర్పంచ్ జగదీశ్వర్ పాల్గొన్నారు.

## రేపటి నుంచి గ్రామసభలు ఎంపీడీవో దామోదర్



**చిన్నశంకరంపేట జనవరి 20 జనంసాక్షి :** మండలంలో ఈనెల 21 నుండి 24 వరకు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దామోదర్ తెలిపారు ఈ గ్రామసభలో రైతు భరోసా ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులో మంజూరు పై గ్రామ సభలో చర్చించి ఆమోదం పొందనున్నట్లు తెలిపారు మంగళవారం టీ మాందాపూర్ తాండ జంగరాయి తాండ చందాపూర్ చెన్నై పల్లి గజగట్లపల్లి రుద్రారం బాగిర్తి పల్లిలో గ్రామసభలు నిర్వహించనున్నారని తెలిపారు